



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును




సంప్రదించవలసిన నెంబర్లు

కె. అబెద్నేగో(రాజు బాబు) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 188 తూర్పుగోదావరి జిల్లా ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 31 మార్చి 2026 పేజీలు : 12 వెల : 2/-


## డిసెంబర్‌లోపు

# మరో 4.50 లక్షల ఇళ్లు ఇస్తాం

### సీఎం చంద్రబాబు నాయుడు




**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి గృహప్రవేశాలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల గృహప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు. తిరుపతి జిల్లాలో 15,659 ఇళ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 5.50 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చామని, డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారు. తిరుపతి జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు పుదూరులోని టిడ్కో ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్కులు, వాకింగ్ ట్రాక్ ఇతర మౌలిక సదుపాయాలతో ఈ గృహ సముదాయాలను నిర్మించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అర్బన్ కింద కేంద్రం ఇచ్చిన డబ్బులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. "గత ప్రభుత్వం రూ.816 కోట్లు అప్పు పెట్టింది. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్లు కట్టేందుకు యత్నించింది. పేదలు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి కల్పించింది. పోలవరాన్ని నాశనం చేసింది. గోదావరి పుష్కరాల కంటే ముందే.. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం. ఏపీకి సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉంది. మత్స్యకారులకు ఉపయోగపడాలి. వేట నిషేధం సమయంలో ఇచ్చే ఆర్థికసాయాన్ని రూ.20వేలకు పెంచాం. సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నాం. సాంకేతికతతో ఎప్పటికప్పుడు అనుసంధానం చేస్తున్నాం. మనమిత్ర, వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. నిన్ననే అమరావతి రాజధానిపై తీర్మానం చేసి మిగతా .. 2లో..

## 'నక్సల్స్ రహిత భారత్'..

### డెడ్‌లైన్ ముంగిట అమిత్ షా ప్రకటన



**విశ్వం వాయిస్ న్యూస్ :** మావోయిస్టుల పొలిట్‌బ్యూరో, కేంద్ర వ్యవస్థను దాదాపు తుడిచిపెట్టేశామని.. దీంతో నక్సల్స్ ముప్పు నుంచి దేశం విముక్తి పొందిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా (కూాఎత్ వాష్టుృ) ప్రకటించారు. మావోయిస్టులకు ఒకప్పుడు కంచుకోటగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో నక్సలిజం దాదాపు అంతమైందన్నారు. నక్సలిజం నిర్మూలన చర్యలపై సోమవారం ఆయన లోక్‌సభలో మాట్లాడారు. "ఈ ఏడాది మార్చి 31 నాటికి నక్సల్స్ రహిత భార తాన్ని సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ ప్రక్రియ మొత్తం అధికారికంగా పూర్తయిన తర్వాత దేశానికి తెలియజేస్తాం. అయితే, మన దేశం నక్సల్స్ రహితంగా మారిందని చెప్ప గలను" అని అన్నారు. మావోయిస్టుల మిగతా .. 2లో..

## కేరళను దోచేస్తున్న

# ఎల్డీఎఫ్, యూడీఎఫ్

ఈసారి రాబోయేది ఎన్డీయే సర్కారే
అవినీతి డబ్బును రాబట్టి అభివృద్ధికి ఖర్చుచేస్తాం
పాలక్కాడ్ సభలో ప్రధాని మోదీ



**పాలక్కాడ్, విశ్వం వాయిస్ న్యూస్ :** వామపక్షాల నేతృత్వంలోని ఎల్డీఎఫ్, కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూడీఎఫ్‌లు కేరళను దోచుకుంటూ వస్తున్నాయని ప్రధాని నరేంద్రమోదీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ఏ ఒక్కరికో బీ టీం కాదని, నిజమైన ఏ టీం అని స్పష్టం చేశారు. ఈసారి ఎన్నికల్లో కేరళలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోయేది ఎన్డీయే అని, అవినీతిపరులు దోచుకున్న డబ్బును వసూలుచేసి రాష్ట్రాభివృద్ధికి ఖర్చుచేస్తుందని తెలిపారు. కేరళలోని పాలక్కాడ్‌లో ఆదివారం భారీస్థాయి ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ రాష్ట్రం కొన్ని దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాలతో నలిగిపోతోందని చెప్పారు. కుంభకోణాల మధ్య ఎల్డీఎఫ్, మిగతా .. 2లో..

## పెద్దాపురప్పాడు పీఏసీఎస్ నూతన అధ్యక్షుడిగా

# వాసిరెడ్డి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలం పెద్దాపురప్పాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షుడిగా వాసిరెడ్డి సత్యనారాయణ, డైరెక్టర్లుగా మేడిశెట్టి వెంకటరమణ, మాదాసు వరప్రసాద్‌లు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. సహకార వ్యవస్థను బలోపేతం చేస్తూ రైతు సంక్షేమానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే దంపతులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా కూటమి నాయకులు కటకంశెట్టి బాబీ, మిగతా .. 2లో..

## విజయనగరంలో

# హోంమంత్రి ఆకస్మిక తనిఖీలు

### సబ్ జైలు, పోలీస్ స్టేషన్లలో పరిశీలన - ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడిన మంత్రి - మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి



**విజయనగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా హోంమంత్రి వంగలపూడి అనిత ఆకస్మికంగా సబ్ జైలు, రూరల్ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో రికార్డు లను పరిశీలించి, ఖైదీలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న భోజన సదుపాయాలపై సమాచారం సేకరించారు. జైలు పరిస్థితులపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, పరిశుభ్రత, భద్రత వంటి అంశాలను సమీక్షించి, అవసరమైన చోట మెరుగుదలలు చేయాలని అధికా రులకు సూచించారు. ఖైదీల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా వ్యవస్థలో పారదర్శకత పెంచడమే లక్ష్యమన్నారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన మంత్రి, అక్కడి రికార్డులు, సీసీ కెమెరాల పనితీరును మిగతా .. 2లో..

## చంద్రబాబుతోనే

# పేదల సొంతింటి కల సాకారం


కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత
పేదలకు తొలిసారి పక్కా ఇళ్లు నిర్మించిన అన్న ఎన్టీఆర్
2014-19లో భారీఎత్తున ఎన్టీఆర్ ఇళ్లు, టిడ్కో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం
90 శాతానికి పైగా టిడ్కో ఇళ్ల పనులు పూర్తి
చేతకాని జగన్ రాకతో టిడ్కో ఇళ్లు ఎక్కడవక్కడే..
రాష్ట్ర మంత్రి ఎస్.సవిత



**కడప, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదల సొంతింటి కల సీఎం చంద్రబాబు నెరవేర్చారని, టిడ్కో గృహ సముదాయాలను విశాలమైన రహదారులు, మెరుగైన సౌకర్యాలతో లబ్ధిదారులు అందజేశారని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. టౌన్ షిప్ మాదిరిగా టిడ్కో గృహ సముదాయలను అభివృద్ధి చేశారన్నారు. 2019 నాటికే టిడ్కో ఇళ్లన్నీ 90 శాతం పనుల పూర్తయ్యాయని, తరవాత వచ్చిన జగన్ మిగిలిన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడంలో మిగతా .. 2లో..

## తమిళనాడు ఎన్నికలు..

# స్టాలిన్, విజయ్ నామినేషన్లు




**విశ్వం వాయిస్ న్యూస్ :** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ క్రమంలోనే ప్రచారం, నామినేషన్ల పర్వం జోరందుకుంది. తాజాగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, డీఎంకే నేత నామినేషన్ దాఖలు చేశారు. అటు టీవీకే అధినేత, నటుడు విజయ్ కూడా నామినేషన్ సమర్పించారు. వరుసగా మూడు సార్లు కొలతూరు నియోజక వర్గం నుంచి గెలుపొందిన స్టాలిన్ మరోసారి అక్కడ నుంచే తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన అనంతరం.. సీఎం రోడ్ షో నిర్వహించారు. "ఢిల్లీకి వ్యతిరేకంగా మిగతా .. 2లో..

## మావోయిస్టుల నుంచి భారీగా

# ఆయుధ డంప్ స్వాధీనం : డీజీపీ



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చెల్లూరి నారాయణరావు ఎలియాస్ సోమన్న ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు స్పెషల్ జోనల్ కమిటీ, డివిజినల్, ఏరియా కమిటీలకు చెందిన మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆ మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధ డంప్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా చెల్లూరి నారాయణరావు మాట్లాడుతూ గతంలో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు చాలా మారాయన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు వెళ్తున్నాయని చెప్పారు. మావోయిస్టు ఉద్యమం కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. సాయుధ పోరాటాన్ని వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని లొంగిపోయినట్లు వివరించారు. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం మిగతా .. 2లో..

## ఆహార కల్తీ నియంత్రణకు

# సరికొత్త వ్యవస్థ

### తెలంగాణా రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే మిగతా .. 2లో..

## ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసు..

### ఆళ్ల రామకృష్ణారెడ్డికి

# హైకోర్టులో చుక్కెదురు




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు అంశంలో ఆయన దాఖలు చేసిన పలు పిటిషన్లను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కేసును సీబీఐకి అప్పగించాలని, సీఎం చంద్రబాబుకు గతంలో ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని, ఏసీబీ కోర్టు విచారణను ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టు బదిలీ చేయాలంటూ ఆళ్ల రామకృష్ణారెడ్డి మూడు వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ మూడు పిటిషన్లకు విచారణార్హత లేదని హైకోర్టు స్పష్టం చేస్తూ వాటిని కొట్టివేసింది.

# పాక్ మధ్యవర్తిత్వం మాకొద్దు

### నో చెప్పిన ఇరాన్



**విశ్వం వాయిస్ న్యూస్ :** పశ్చిమాసియాలో ఘర్షణల ముగింపు కోసం అమెరికా-ఇరాన్ మధ్య ప్రత్యక్ష చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తామని పాకిస్థాన్ ప్రకటనలు చేసింది. అయితే పాక్ ప్రయత్నాలకు ఇరాన్ నో చెప్పింది. ఆ విషయంలో తమ ప్రమేయం ఏమీ లేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు ముంబయిలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "అమెరికాతో ప్రత్యక్ష చర్చలు ఏమీ లేవు. అవన్నీ మిగతా .. 2లో..

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను

# ప్రభుత్వం నెరవేర్చాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. "అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ.25వేల పింఛన్ ఇస్తామని చెప్పాం. ఉద్యమకారులపై కేసులు ఎత్తేసి.. ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇస్తామని చెప్పాం. అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా.. మిగతా .. 2లో..

## మందారపువ్వు కాండాన్ని తిని

# మరణించిన బాలుడు




**మైసూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మందార పువ్వు దిగువ ఉన్న కాండాన్ని తిని ఆరున్నర నెలల చిన్మయ్‌గౌడ అనే బాలుడు సోమవారం మరణించాడు. హుణసూరు తాలూకా హనగోడు హోబళి దొడ్డ హెజ్జూరు గ్రామంలో సుదర్శన్, నవ్య దంపతుల రెండో కుమారుడు చిన్మయ్‌గౌడ తినుబండారం అనుకొని మందారపువ్వు కాండాన్ని తినేశాడు. ప్రమాదవశాత్తు అది గొంతులో ఇరుక్కుంది. వెంటనే గుర్తించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. పరిస్థితి విషమించినట్లు వైద్యులు మిగతా .. 2లో..

## త్వరలో ఒప్పందం కుదరకపోతే..

# సర్వనాశనమే

### ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరాన్ వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకుని, హర్మూజ్ జలసంధిని తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. త్వరగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. ఇరాన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని తుడిచి పెట్టేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు ఇస్తాం

కేంద్రానికి పంపాం. చట్టం రూపుదాల్చాక రాజధానిని ఎవరూ కదల్చలేరు. హైదరాబాద్, చెన్నై కంటే అమరావతిని నెంబర్ వన్‌లో నిలబెడతాం. 63 లక్షల మందికి మొదటి తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం. స్త్రీశక్తి కింద మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. అభివృద్ధి కార్యక్రమాలతోపాటు సంక్షేమం అందిస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

# 'నక్సల్స్ రహిత భారత్'..

సుదీర్ఘ హింసాకాండకు ముగింపు పలికేందుకు కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని అమిత్ షా విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నక్సల్ సానుభూతిపరులతో కలిసి బహిరంగంగా పలుమార్లు కనిపించారని, తన సోషల్ మీడియా ఖాతా నుంచి మావోయిస్టులకు సానుభూతి తెలిపే వీడియోలను కూడా పోస్ట్ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్నా.. ఆదివాసీల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి ఎందుకు సాధించలేదని ప్రశ్నించారు. మావోయిస్టులు సమాంతర ప్రభుత్వాన్ని నడిపారని, అభివృద్ధిని అడ్డుకున్నారని, ప్రజలను ఓటు వేయకుండా నిరోధించారని చెప్పారు. సమాజంలో అన్యాయాలకు పరిష్కార మార్గాలు రాజ్యాంగంలో ఉన్నాయని, ఆయుధాలు చేపట్టడం సరైన మార్గం కాదని అమిత్ షా చెప్పారు. చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఆయుధాలు పట్టుకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని నక్సలిజాన్ని సమర్థించే వారు తెలుసుకోవాలన్నారు. ఎన్డీయే వచ్చాకే గిరిజనుల జీవితాల్లో మార్పులు వచ్చాయని చెప్పారు. నక్సలిజాన్ని దెబ్బతీసిన ఘనత ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర బలగాలకే దక్కుతుందన్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని తుడిచిపెడతామని కేంద్రం ప్రకటిస్తూ వస్తోన్న విషయం తెలిసిందే. ఈ డెడ్‌లైన్ సమీపించిన వేళ అమిత్ షా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.

### కేరళను దోచేస్తున్న

# ఎల్డీఎఫ్, యూడీఎఫ్

యూడీఎఫ్‌లు అధికారాన్ని మార్చుకుంటూ.. జేబులు నింపుకొంటూ వచ్చాయని, ఒకదానిపై ఒకటి ఎన్నడూ చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

**మార్పును కోరుకుంటున్న ప్రజలు**

కేరళ ప్రజలు అధికార మార్పు కోరుకుంటున్నారని, ఆ సంకేతం స్పష్టంగా కనిపిస్తోందని మోదీ చెప్పారు. కేరళను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎన్డీయే తీర్చిదిద్దుతుందని, 'మోదీ హామీల గ్యారంటీ'లతో రాష్ట్రం ముందుకు సాగుతుందని తెలిపారు. "కేరళ ఇప్పుడు రూ.5 లక్షల కోట్లకు పైగా రుణభారంతో సతమతమవుతోంది. ఉద్యోగులకు సమయానికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు, తమ కఠోర శ్రమ ఎక్కడికి పోతున్నట్లు అని ప్రజలు అడుగుతున్నారు. దానికి సమాధానం ఒక్కటే.. అది ఎల్డీఎఫ్ (సీఎం పినరయి విజయన్ ప్రభుత్వం) జేబుల్లోకి వెళ్తోంది" అని ఆరోపించారు.

**అవి ఎక్కడ ఉన్నా నాశనమే**

"కాంగ్రెస్, వామపక్షాలు ఎక్కడ అధికారంలోకి వచ్చినా అంతా నాశనం చేస్తాయనే ట్రాక్ రికార్డ్ ఉంది. బెంగాల్, త్రిపురలను కమ్యూనిస్టులు ఏం చేశారో దేశం మొత్తానికి తెలుసు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఏం చేసిందో అందరూ చూశారు. అవే దుర్మార్గపు పథకాలతో కేరళను కూడా నాశనం చేశారు. జాతీయ స్థాయిలో, అనేక రాష్ట్రాల్లో ఈ రెండు కూటములు కలిసి పనిచేస్తాయి. రాష్ట్రంలో మాత్రం ప్రత్యర్థులుగా నటిస్తాయి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నచోట కూడా పరిస్థితి దారుణంగానే ఉంది" అని మోదీ విమర్శించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం సాధ్యమైనంత తక్కువగా పడేలా తమ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం రాజకీయ లబ్ధికోసం ప్రవాస గల్ఫ్‌వాసుల జీవితాలను ప్రమాదంలో పడేస్తోందని ఆరోపించారు. తొలుత వేదికపై కేరళ సంప్రదాయ వాయిద్యం 'చెండా'ను వాయించి ప్రజల్ని ఉత్సాహపరిచారు. పాలక్కాడ్ నుంచి త్రిశ్శూర్‌కు చేరుకున్న మోదీ పెద్దఎత్తున రోడ్ షో నిర్వహించారు.

### విజయనగరంలో

# హోంమంత్రి ఆకస్మిక తనిఖీలు

పరిశీలించారు. కేసుల నమోదు, విచారణ ప్రక్రియ, పోలీస్ వ్యవస్థలో నిర్వహణ అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మహిళా భద్రతకు సంబంధించిన 'శక్తి టీమ్స్' పనితీరుపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళల రక్షణలో ఈ బృందాలు సమర్థవంతంగా పనిచేయాలని, ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో జవాబుదారీతనం పెంచాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు భద్రత కల్పించడం పోలీస్ వ్యవస్థ యొక్క ప్రాథమిక బాధ్యత అని పేర్కొంటూ, విధుల్లో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే అదితి గజపతి రాజు, జిల్లా ఎస్పీ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రజల భద్రత, పోలీసింగ్ వ్యవస్థ బలోపేతంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

### చంద్రబాబుతోనే

# పేదల సొంతింటి కల సాకారం

విఫమయ్యారని మండిపడ్డారు. చివరికి కడపలో టిడ్కో ఇళ్లను సైతం పూర్తిచేయాలని చేతకాని నాయకుడు జగన్ అని తీవ్రంగా విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం రాకతోనే పేదలకు టిడ్కో ఇళ్లు అప్పగించే పని చేపట్టామన్నారు. నగరంలోని లక్ష్మీనగర్ లో సోమవారం టిడ్కో గృహ సముదాయాల్లో లబ్ధిదారులతో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవీరెడ్డితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, దేశంలో మొట్టమొదటిసారిగా పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన స్ఫూర్తిగా పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు 2014-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ ఇళు, టిడ్కో ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. పేదల సొంతింటి కల టీడీపీ, కూటమి ప్రభుత్వాలతో సాధ్యమన్నారు. సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి అని, వారి అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నారన్నారు. ఈ పథకాలను అందరూ అందుకున్నారా..? అంటూ సభకు హాజరైన మహిళలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అందుకు వారంతా అందుకున్నామని తెలపడంతో, మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు.

**టౌన్ షిప్పులా టిడ్కో సముదాయం**

పేదలు ఇళ్లంటే ఏదో సాదాసీదాగా కాకుండా గౌరవ ప్రదంగా జీవనం సాగించేలా, అన్ని మౌలిక సదుపాయలు కల్పిస్తూ సీఎం చంద్రబాబు టిడ్కో గృహ సముదాయాలను నిర్మించారన్నారు. విశాల రహదారులు, డివైడర్లతో గేటెడ్ కమ్యూనిటీలు, టౌన్ షిప్పులు మాదిరిగా టిడ్కో గృహ సముదాయాలను తీర్చిదిద్దారన్నారు. అన్ని గృహ లబ్ధిదారులు పచ్చదనం పెంచేలా తమ ఇళ్ల ముందు మొక్కలు పెంచాలన్నారు.

**చేతకాని జగన్...**

2019 ఎన్నికల తరవాత అధికారంలోకి వచ్చిన జగన్...టిడ్కో గృహ సముదాయాలను గాలికొలిలేశారని మంత్రి సవిత విరుచుకుపడ్డారు. కమిషన్ల కోసం టిడ్కో ఇళ్లకు రంగులు వేసి జేబులు నింపుకున్నారని విమర్శించారు. టిడ్కో గృహ సముదాయాల పేరుతో బ్యాంకుల తెచ్చిన రుణాలు దారి మళ్లించారు. దీంతో ఈ భారం లబ్ధిదారులపై పడిందన్నారు. అటు ఇళ్లు రాక... ఇటు బ్యాంకుల నుంచి ఈఎంఐలు చెల్లించాలని ఒత్తిళు రావడంతో లబ్ధిదారులు తీవ్ర మనోవేదనకు గురయ్యారన్నారు. చిట్టచివరికి కడపలోని టిడ్కో ఇళ్లను పూర్తి చేయలేని చేతకాని నాయకుడు జగన్ అని మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, టిడ్కో గృహ సముదాయాల్లో పనులు పూర్తి చేసి, సకల సౌకర్యాలతో లబ్ధిదారులకు ఇళ్లను అందజేస్తున్నామన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చాలన్న సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి టిడ్కో గృహ సముదాయాల్లో సామూహిక గృహ ప్రవేశాలే నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవీరెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కల సీఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఆనాడు టిడ్కో ఇళ్లు ప్రారంభించింది సీఎం చంద్రబాబు అని, ఈనాడు వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసిన ఘనత కూడా ఆయనదేనని అన్నారు. అంతకుముందు టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు మంత్రి సవిత, ఎమ్మెల్యే మాధవీరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఇతర అధికారులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, టిడ్కో గృహ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### తమిళనాడు ఎన్నికలు..

# స్టాలిన్, విజయ్ నామినేషన్లు

తమిళనాడు పోరాడుతోంది. ఈసారి గొప్ప విజయాన్ని అందుకోబోతున్నాం" అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక, తమిళగ వెట్రి కళగం అధినేత, నటుడు విజయ్ ఈ ఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తోన్న సంగతి తెలిసిందే.. పెరంబూర్, తూర్పు తిరుచ్చి నుంచి బరిలో దిగుతున్నారు. తాజాగా పెరంబూర్ స్థానంలో నామినేషన్ దాఖలు చేశారు. ఆయనను చూసేందుకు అభిమానులు, పార్టీ నాయకులు పెద్దఎత్తున వచ్చారు. "నేను ఎంపిక చేసిన వారు కేవలం ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు మాత్రమే కాదు. ప్రజల రక్షకులు కూడా. వారికి మీ మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నా" అని విజయ్ కోరారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో డీఎంకే 164 స్థానాల్లో బరిలో దిగుతోంది. మరో 70 స్థానాలను కాంగ్రెస్ సహా తమ మిత్రపక్షాలకు కేటాయించింది. అటు టీవీకే అన్ని స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇప్పటికే పలు పార్టీలు తొలి విడత అభ్యర్థుల జాబితాలను విడుదల చేశాయి.

### మావోయిస్టుల నుంచి భారీగా

# ఆయుధ డంప్ స్వాధీనం : డీజీపీ

బాతుపురం గ్రామానికి చెందిన చెల్లూరి నారాయణరావు దాదాపు 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. 1989-90 మధ్య అప్పటి పీపుల్స్ వార్‌లో చేరిన నారాయణరావు అంచెలంచెలుగా ఎదిగారు. మిలిటరీ ఆపరేషన్స్‌లో దిట్టగా పేరొందారు. ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో కీలకంగా వ్యవహరిస్తూ ఆ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఎదుగుదలకు పనిచేశారు. గతేడాది జూన్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా ఉన్న గాజర్ల రవి సహా కీలక నాయకురాలు అరుణ, మరికొందరు ప్రాణాలు కోల్పోవడంతో.. చెల్లూరి ఆ బాధ్యతలు చేపట్టారు. అనేక ఆపరేషన్లు నిర్వహించారు. ఆయనపై ఏపీ, ఒడిశాల్లో అనేక కేసులున్నాయి. ఇరు రాష్ట్రాల్లోనూ భారీ మొత్తాల్లో నగదు రివార్డులున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో మావోయిస్టు ఉద్యమానికి కేంద్రంగా ఉన్న ఉద్దానం ప్రాంతం నుంచి చెల్లూరి నారాయణరావు వచ్చారు.

### ఆహార కల్తీ నియంత్రణకు

# సరికొత్త వ్యవస్థ

ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు..పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం.

**నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం**

నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలి. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుంది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# వాసిరెడ్డి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం

చప్పిడి వెంకటేశ్వర రావు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, పబ్బినీడి పద్మావతి ప్రసాద్, ముద్రగడ రమేష్, బండారు మురళి, బోగిరెడ్డి కొండబాబు, రెడ్డిపల్లి నారాయణ రావు, గంటా వీరన్న చౌదరి, దూడల నారాయణ, వెలుగుబంట్ల సూరిబాబు, వై ప్రసాద్, పి.ప్రదీప్, పి.సునీల్, స్థానిక రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పాక్ మధ్యవర్తిత్వం మాకొద్దు

మధ్యవర్తుల ద్వారా బయటకు వచ్చిన అసమంజసమైన డిమాండ్లు మాత్రమే. దౌత్యం విషయంలో అమెరికా తరచూ మాటమారుస్తోంది. మా వైఖరి మాత్రం స్పష్టంగా ఉంది. పాక్ మధ్యవర్తిత్వ ప్రణాళికలు వారి సొంతమే. వాటిలో మా ప్రమేయం లేదు. యుద్ధం ముగింపు కోసం ఇస్తున్న పిలుపు స్వాగతించదగినదే. కానీ యుద్ధాన్ని ప్రారంభించింది ఎవరో గుర్తుంచుకోండి" అని కాన్సులేట్ జనరల్ పేర్కొంది. ఇటీవల ఇస్లామాబాద్‌లో పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్‌తో సౌదీ అరేబియా, ఈజిప్ట్, తుర్కియే మంత్రులు సమావేశమయ్యారు. ఇరాన్, ఇజ్రాయెల్- అమెరికా ఘర్షణల కారణంగా మిగిలిన దేశాలపై పడుతోన్న ప్రభావం గురించి చర్చించారు. పాక్‌లో జరగబోయే ఇరాన్-అమెరికా ప్రత్యక్ష చర్చలకు ఆ దేశాల మంత్రులు పూర్తి మద్దతు ఇచ్చారని ఇషాక్ ప్రకటించారు. ఈ విషయంలో ఇరాన్, యూఎస్ఏ యంత్రాంగంతో చర్చలు జరిపామని చెప్పారు. ఇప్పుడు ఈ ప్రయత్నాల్లో తమ ప్రమేయం ఏమీ లేదని ఇరాన్ చెప్పడం గమనార్హం.

### ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను

# ప్రభుత్వం నెరవేర్చాలి

ఉద్యమకారులకు న్యాయం జరగలేదు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఉద్యమకారులు అడుగుతున్నారు. వారికిచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి" అని విజయశాంతి డిమాండ్ చేశారు.

### మందారపువ్వు కాండాన్ని తిని

# మరణించిన బాలుడు

చెప్పడంతో మైసూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లగా... చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. హుణసూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### త్వరలో ఒప్పందం కుదరకపోతే..

# సర్వనాశనమే

పెట్టారు. "ఇరాన్‌లో మా సైనిక కార్యకలాపాలను ముగించేందుకు తీవ్రమైన చర్చలు జరుపుతున్నాం. ఇప్పటివరకు గొప్ప పురోగతి లభించింది. కానీ.. ఏ కారణాలతోనైనా త్వరలో ఒప్పందం కుదరకపోతే, హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే.. ఇరాన్‌లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని, అన్ని డీశాలినేషన్ ప్లాంట్లను పేల్చివేసి.. సర్వనాశనం చేస్తాం. 47 ఏళ్ల భయంకర పాలనలో ఇరాన్ చేతిలో హతమైన ఎంతోమంది అమెరికన్ సైనికులు, ఇతరుల పేరిట ప్రతీకారంగా ఈ దాడులు చేపడతాం" అని హెచ్చరించారు.

**ఇరాన్‌కు బలగాలను పంపబోం: బ్రిటన్ ప్రధాని**

ఇరాన్‌కు తమ సైనిక బలగాలను పంపే అవకాశాలను బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తోసిపుచ్చారు. "ఇది మా యుద్ధం కాదు. మేం అందులోకి అడుగుపెట్టబోం. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి మా వంతు ప్రయత్నాలు కొనసాగిస్తాం" అని తెలిపారు. ఇరాన్‌పై దాడుల కోసం తన స్థావరాలను అమెరికా ఉపయోగించుకునేందుకు బ్రిటన్ ఇప్పటికే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఇరాన్ క్షిపణులను అడ్డుకోవడానికి యుద్ధ విమానాలను కూడా మోహరించింది.

# బాధితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన ఎస్‌పి

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి వాటికి సత్వర పరిష్కారం చూపే లక్ష్యంతో (సోమవారం) జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ)లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్, జిల్లా అదనపు ఎస్పీ ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్‌తో కలిసి బాధితుల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితులతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విని ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 26 ఫిర్యాదులు నమోదయ్యాయి. వీటిలో ప్రధానంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, సివిల్ సంబంధిత సమస్యలు ఉన్నాయి. అందిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపిస్తూ, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులకు ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉండాలని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, జాప్యం లేకుండా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ.వి.ఆర్.పి.బి. ప్రసాద్, డీపీఓ సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అంకిత భావంతో సేవలు

**డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్‌కి అవార్డు అందజేసిన డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి, టి.నైనా దేవి, డా.సూర్యనారాయణ**




**సికింద్రాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజంలో పెరుగుతున్న మానసిక సమస్యలపై అవగాహన కల్పిస్తూ, వేలాది మంది విద్యార్థులు, కుటుంబాలు, భార్యాభర్తల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన ప్రముఖ సైకో థెరపిస్ట్, హిప్నో థెరపిస్ట్ డా. హిప్నో పద్మా కమలాకర్ కి లయన్స్ ఇంటర్ నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ ఆధ్వర్యంలో ఘనంగా "లయన్స్ ఉగాది జాతీయస్థాయి పురస్కారం - 2026" ప్రదానం చేయబడింది. సికింద్రాబాద్‌లో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన లయన్స్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి, టి.నైనాదేవి, డా. సూర్యనారాయణ కలిసి ఈ అవార్డును అందజేశారు. విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడి నుంచి బయటపడే మార్గాలు, కుటుంబాల్లో భావోద్వేగ సమతుల్యత, భార్యాభర్తల మధ్య పరస్పర అవగాహన వంటి అంశాలపై డాక్టర్ పద్మా కమలాకర్ ప్రేరణాత్మక కార్యక్రమాలు సమాజంలో విశేష ప్రభావం చూపుతున్నాయని అతిథులు ప్రశంసించారు. "మానసిక ఆరోగ్యం బలంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుంది" అనే సందేశంతో ఆమె చేస్తున్న సేవలు అభినందనీయం అని వారు పేర్కొన్నారు. అవార్డు స్వీకరించిన డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి ఒత్తిడిని జయించి విజయం సాధించాలి...ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలి... ఇదే నా లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ప్రముఖులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి

# చాటి చెప్పిన మహనీయుడు ఎన్‌టిఆర్



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి రూరల్ 1982 సంవత్సరం మార్చి 29వ తేదీన" స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు " తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి అనే ప్రధాన ఉద్దేశంతో ", ఆయన 9 నెలల అకుంఠిత దీక్షతో " తెలుగుదేశం పార్టీ అవతరించి అవతరించి నేటికీ 44 " సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా, రాజమండ్రి రూరల్ నియోజక వర్గంలో " ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో " పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా విజయవంతంగా నిర్వహించి, ఎమ్మెల్యే చేతుల మీదుగా రిక్షా కార్మికులకు పండ్లు, బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేకమంది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తో పాటు కుమ్మర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మరియు తూర్పు గోదావరి జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు దాలిపర్తి వేమన, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, కుమ్మర శాలివాహన సంఘం నాయకులు చూచుకొండ వీరబాబు, కొత్తూరు కన్నారావు సింహాద్రి తదితరులు అనేకమంది కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# సుస్మిత ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** చరవాణిల విపరీత వాడకం వల్ల కంటి చూపులో దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయని సీనియర్ కంటివ్యాధి నిపుణులు డాక్టర్ జీడిగుంట వెంకట్రావు అన్నారు. నగర బ్రాహ్మణ మహిళ సంఘం ఆధ్వర్యంలో ప్రకాశం నగర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది .ఈ శిబిరంలో ముఖ్య అతిధిగా డా. వెంకట్రావు మాట్లాడుతూ ఇటీవల కంటి వైద్యంలో ఎన్నో ప్రక్రియలు ఆధునికంగా వచ్చాయని చెప్పారు. ప్రతివారు ఆరు నెలలకు ఒకసారి కంటి వైద్య పరీక్షలు నిర్వర్తించుకోవాలని సూచించారు. కంటి వైద్య శిబిరాన్ని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కే. అనురాధ ప్రారంభించారు. జిల్లా బ్రాహ్మణ అధ్యక్షురాలు ముదునూరి వాణిశ్రీ, ఏచూరి ప్రసన్న లక్ష్మి, బిజెపి నాయకురాలు పన్నాల సంతోషి, నేత్ర శిబిరం ప్రాజెక్ట్ డైరెక్టర్ కాకరపర్తి మాధవి లత వ్యవహరించారు. బంగారు పతకం పొందిన కంటి వైద్య నిపుణులు డా. కొమరగిరి సుస్మిత సుమారు 200 మందికి పైగా ఈ వైద్య శిబిరంలో కంటి పరిక్షలు చేసి వైద్య సూచనలు అందించారు. నగరంలోని పలు రంగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మాదిరాజు శ్రీనివాసు, నగర బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు దూర్వాసుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొమరగిరి ప్రసాద్, యూరాలజిస్ట్ డా. విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## బృహత్ విశాఖగా జీవీఎంసీ : కూటమి ఫోకస్

120 వార్డులుగా జీవీఎంసీ విస్తరించనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్లు మునిసిపాలిటీలు స్థానిక సంస్థలలో సీట్లను పెంచనుంది. జనాభాకు తగిన విధంగా ఒక ప్రాతినిధ్యం ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మహా విశాఖ నగర పాలక సంస్థ ఏపీలోనే అతి పెద్ద కార్పోరేషన్ గా అవతరించనుంది. ప్రస్తుతం జీవీఎంసీలో 98 వార్డులు ఉన్నాయి. 2021 ఎన్నికల్లో ఈ సంఖ్య పెంచారు. అంతకు ముందు 2005లో జీవీఎంసీ ఏర్పాటు అయినపుడుఇ 73 వార్డులు ఉండేవి. ఇక 1979లో విశాఖ కార్పోరేషన్ గా తొలిసారి ఆవిర్భవించినపుడు కేవలం యాభై వార్డులే ఉండేవి. ఇపుడు మూడింతలు పెంచుకుంటూ జీవీఎంసీ ముందుకు సాగడమే కాదు మరిన్ని మండలాలను గ్రామ పంచాయతీలను విలీనం చేసుకుని బృహత్ విశాఖగా ఈ కార్పోరేషన్ ని తీర్చిదిద్దాలని ఏపీలో కూటమి ప్రభుత్వం చూస్తోంది.

**ఇవే కారణాలుగా :** విశాఖ ఉత్తరాంధ్రాకు ముఖ ద్వారంగా ఉంది. అంతే కాదు నానాటికీ ఎదుగుతోంది. విశాఖ మూడు జిల్లాలుగా మారింది. ఇక మైదాన ప్రాంతంలో అనకాపల్లి విశాఖ జిల్లాలు ఏర్పడ్డాయి. ఇపుడు అనకాపల్లి పరిసర ప్రాంతాలలఒ పెద్ద ఎత్తున పారిశ్రామిక ప్రగతి కనిపిస్తోంది. దాంతో ఆయా ప్రాంతాలను జీవీఎంసీలో విలీనం చేసుకోవడం ద్వారా మరింతగా సిటీ లుక్ ని తీసుకుని రావాలని చూస్తున్నారు. అదే సమయంలో అక్కడ పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఈ విస్తరణ ఎంతగానో ఉపయోగపడుతుందని అంటున్నారు. దాంతో విశాఖ కార్పోరేషన్ని ఇటు భీమిలీ నియోజకవర్గంలో పద్మనాభం మండలం దాకా అటు పెందుర్తి దాకా మరో వైపు ఎలమంచిలి దాకా కూడా విస్తరించాలని చూస్తున్నారు.

**విలీనంతోనే ప్రగతి :** గ్రామ పంచాయతీలను కార్పోరేషన్ లో విలీనం చేయడం ద్వారా అక్కడ కూడా అభివృద్ధి వేగంగా జరపాలని ప్రభుత్వం చూస్తోంది. ఆనందపురం మండలంలో దేశంలోనే అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ రాబోతోంది. దాంతో ఆ ప్రాంతాన్ని జీవీఎంసీలో విలీనం చేయాలని ప్రతిపాదిస్తున్నారు. తద్వారా డేటా సెంటర్ కి అవసరం అయ్యే నీరు విద్యుత్ ఇతర సదుపాయాల కల్పన సులువు అవుతుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో భీమిలీ నియోజకవర్గంలో ఉన్న పద్మనాభం, ఆనందపురం మండలాలలోని పలు గ్రామాలను విలీనం చేయాలని ప్రతిపాదనలు కూటమి ప్రభుత్వం వద్ద ఉన్నాయి. దీంతో జీవీఎంసీ వార్డులు ఏకంగా 150 దాకా పెరిగే అవకశాలు ఉంటాయని అన్ఁటారు.

**కొత్త వారికి అవకాశాలు :** జీవీఎంసీలో మరిన్ని వార్డులు ఏర్పాటుతో కొత్త వారికి అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు. అదే విధంగా ఇప్పటిదాకా చూస్తే ఇరవై వేల నుంచి ముప్పై వేల మందికి ఒక వార్డు ఉండేది. దానికి కనీసంగా పదిహేను వేల నుంచి 20 వేల మధ్యన జనాభా ఉండేలా సర్దుతారు అని అంటున్నారు. దాంతో పాలనాపరంగా మరింత సౌలభ్యంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. నిన్నటిదాకా కార్పోరేటర్లుగా ఉన్న తాజా మాజీలతో పాటుగా రాజకీయంగా అవకాశాలు రాని వారికి కూడా ఈ పెరుగుదల వల్ల లాభం చేకూరుతుంది అని అంటున్నారు.

**ఉత్తరాంధ్రాలో అభివృద్ధి :** అయితే జీవీఎంసీలో పెరగనున్న 120 వార్డులతో ఎన్నికలు జరిపిస్తారా లేక మరిన్ని మండలాలను కలుపుకుని ఆ మీదట 120 వార్డులతో ఎన్నికలు పెడతారా అన్న చర్చ సాగుతోంది. మండలాల విలీనం అంటే అది అతి పెద్ద కసరత్తుగా ఉంటుంది. దాంతో ఎన్నికలు పెట్టేందుకు మరింత ఆలస్యం అవుతుందని అంటున్నారు. ఏది ఏమైనా ఉత్తరాంధ్రాలో ఇపుడు అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు వచ్చింది. డేటా సెంటర్ తో పాటు ఐటీ పరిశ్రమలు వస్తున్నాయి. మిట్టల్ స్టీల్ ప్లాంట్ సైతం నిర్మాణం అవుతుంది. దాంతో బృహత్ విశాఖగా కార్పోరేషన్ ని తీర్చిదిద్దితేనే మౌలిక సదుపాయాల కల్పనకు మార్గం సులువు అవుతుందని భావిస్తున్నారు.



ఎడిటర్ : కె.సునీల్ కుమార్




మౌనికను కిరాతకంగా చంపేసి..

## రక్తపు వాసన రాకుండా సెంటు కొట్టి..



**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖపట్నంలోని ఎల్.వి.నగర్‌లో దారుణ హత్యకు గురైన యువతి మౌనిక (29) కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ప్రాథమిక విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లాక్‌డౌన్ సమయంలో నిందితుడు చింతాడ రవీంద్రకు డేటింగ్ యాప్‌లో మౌనిక పరిచయమైనట్లు తెలిసింది. ఆమెకు రూ.3.50లక్షల ఇచ్చినట్లు రవీంద్ర తెలిపాడు. డబ్బు కోసం మౌనిక వేధించేదని.. హింస భరించలేకే ఆమెను హతమార్చినట్లు పోలీసులకు చెప్పాడు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్.వి.నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌కు మౌనికను రవీంద్ర పిలిచాడు. అక్కడికి వచ్చిన కాసేపటికే వారిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఆ తర్వాత ఆమెను రవీంద్ర కిరాతకంగా హతమార్చాడు. హత్యకు ముందే గాజువాకలో కత్తులు కొనుగోలు చేశాడు. మౌనికను చంపిన తర్వాత రక్తపు మరకలు కడిగేశాడు. రక్తపు వాసన రాకుండా ఇంట్లో సెంటు కొట్టాడు. శరీర భాగాలను ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో పెట్టాడు. తల, ఆమె ఫోన్‌ను దారపాలెం తోటల్లో తగులబెట్టాడు. అనంతరం స్నేహితుడికి ఫోన్ చేసి హత్య విషయాన్ని చెప్పాడు. స్నేహితుడు హెచ్చరించడంతో గాజువాక పోలీసులకు రవీంద్ర లొంగిపోయాడు.

## కుటుంబం ఆత్మహత్యాయత్నం ఘటన.. వైద్యుడూ మృతి



**నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో కుటుంబం ఆత్మహత్యాయత్నం ఘటనలో వైద్యుడు గోపి కూడా మృతి చెందారు. నరసరావుపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం ఆయన చనిపోయారు. కుమార్తె మౌనిహ (3)కు మానసికంగా, శారీరకంగా ఎదుగుదల లేకపోవడంలో కుమార్తెతో సహా దంపతులిద్దరూ ఆదివారం ఆత్మహత్యకు యత్నించిన సంగతి తెలిసిందే. మత్తు ఇంజెక్షన్ చేసుకోవడంతో కుమార్తె, భార్య ఆదివారమే మృతిచెందగా.. అపస్మారక స్థితిలో ఉన్న గోపీని కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం ఆయన మృతిచెందారు. మృతదేహాన్ని నరసరావుపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

### ఏం జరిగిందంటే..

పల్నాడు జిల్లా నరసరావుపేట ఒకటో పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. నాదెండ్ల మండలం సాతులూరుకు చెందిన కుంభా గోపి, శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన శంకరకుమారి తల్లిదండ్రుల్ని ఒప్పించి ప్రేమ వివాహం చేసుకున్నారు. భోపాల్ ఎయిమ్స్‌లో మత్తు వైద్యుడిగా గోపి, అదే ఆసుపత్రిలో నర్సుగా శంకరకుమారి(30) పనిచేస్తున్నారు. వీరి కుమార్తె మౌనిహ(3)కు మానసికంగా, శారీరకంగా ఎదుగుదల లేకపోవడంతో దంపతులిద్దరూ ఆవేదన చెందుతుండేవారు. 20 రోజుల కిందట శంకరకుమారి బిడ్డతో కలిసి పుట్టింటికి వెళ్లింది. రెండు రోజుల కిందట గోపి కూడా భోపాల్ నుంచి వచ్చారు. శనివారం రాత్రి బిడ్డతో సహా భార్యను నరసరావుపేటకు పిలుచుకొని.. ముగ్గురు లాడ్జిలో దిగారు. అనంతరం మత్తు ఇంజెక్షన్ చేసుకొని చనిపోతున్నామంటూ కొన్ని చిత్రాలను గోపి ఆదివారం ఉదయం తన సోదరికి వాట్సప్ చేశారు. కుటుంబ సభ్యులు లొకేషన్ ఆధారంగా ఘటనా స్థలికి చేరుకునే సరికి ముగ్గురూ అపస్మారక స్థితిలో ఉన్నారు. ముగ్గురిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే శంకరకుమారి, మౌనిహ మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గోపి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ ఆయన కూడా మృతిచెందారు.

## ఫామ్‌హౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో తెరపైకి మరో పేరు

### గోవాలో ఉండే క్లింటన్ ద్వారా వైద్యుడు బాలాజీకి ఎండీఎంఏ సరఫరా - అవే ఫామ్‌హౌస్‌లో వినియోగం?



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారాస మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీ, కాల్పుల కేసులో మరో పేరు బయటకు వచ్చింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక బృందం.. గోవాలో డీజేగా పనిచేసే క్లింటన్ పాత్రను గుర్తించింది. ఇటీవల అరెస్టయిన జూబ్లీహిల్స్‌కు చెందిన వైద్యుడు కోలా బాలాజీ పటేల్‌కు.. క్లింటన్ ఎండీఎంఏ సరఫరా చేస్తున్నట్లు కనుగొన్నారు. బాలాజీ ద్వారా వచ్చిన డ్రగ్స్‌ను రోహిత్‌రెడ్డి, ఆయన స్నేహితులు గతంలో వాడినట్లు దర్యాప్తులో తేల్చారు. క్లింటన్‌ను అదుపులోకి తీసుకోవడానికి ఓ బృందం గోవా వెళ్లగా చిక్కలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఇతని పేరు కూడా కలిపితే రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌస్ కేసు నిందితుల సంఖ్య 16కు చేరింది. ఇప్పటివరకూ మొత్తం 12 మంది పట్టుబడగా మిగిలిన నిందితులు రాకేశ్‌వర్మ, అభిషేక్‌సింగ్, క్లింటన్, మరొకరు పరారీలో ఉన్నారు. ప్రధాన నిందితులు రోహిత్‌రెడ్డి, ఆయన సోదరుడు రితేశ్‌రెడ్డి, నమిత్‌శర్మ ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

### ఎండీఎంఏ వాడిందెవరు?

డీజే క్లింటన్ పంపిన ఎండీఎంఏ డ్రగ్ వాడిందెవరన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. ఈ నెల 14న ఫామ్‌హౌస్ పార్టీలో రెండు రకాల డ్రగ్స్ వాడినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. తొలుత కొకైన్ ఒక్కటే తెచ్చినట్లు భావించారు. తాజాగా క్లింటన్ ద్వారా బాలాజీకి వచ్చిన ఎండీఎంఏని ఫామ్‌హౌస్ పార్టీకి పంపినట్లు అనుమానిస్తున్నారు. పోలీసులు సోదాలకు వెళ్లేలోపు ఆరుగురు డ్రగ్స్ వాడటంతో ఒక్క కొకైన్ మాత్రమే దొరికింది. రోహిత్‌రెడ్డి, రితేశ్‌రెడ్డి, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డి నలుగురికీ కొకైన్ పాజిటివ్ రాగా.. నమిత్‌శర్మ నమూనాల్లో యాంఫిటమిన్, మెథాయాంఫిటమిన్, కొకైన్ ఉన్నట్లు, తెదేపా ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్‌కు యాంఫిటమిన్, మెథాయాంఫిటమిన్ ఉన్నట్లు పరీక్షల్లో బయటపడింది. దీన్నిబట్టి పార్టీకి రెండు రకాల డ్రగ్స్ వచ్చినట్లు అధికారులు అంచనాకు వచ్చారు.

## నెల్లూరు జిల్లాలో జంట హత్యల కలకలం

**కొడవలూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో జంట హత్యలు కలకలం రేపాయి. కొడవలూరు మండలం గండవరం పొలాల్లో ఇద్దరు దారుణ హత్యకు గురయ్యారు. దస్తగిరి మండలానికి చెందిన వెంకటేశ్ (29), సంగం మండలానికి చెందిన బాలవెంకయ్య (26)ను గుర్తు తెలియని వ్యక్తులు చంపేశారు. మృతుల శరీరంపై కత్తితో పొడిచినట్లు గాయాలు ఉన్నాయి. పాత కక్షలతోనే ఈ హత్యలు జరిగాయా? ఇతర కారణాలేమైనా ఉన్నాయా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## దారుణం.. మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారం

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నగర శివారు అత్తాపూర్ పీఎస్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. హసన్‌నగర్‌లో మతిస్థిమితం లేని యువతిపై గుర్తుతెలియని వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రవేశించి దారుణానికి ఒడిగట్టాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## బంగారుబుల్లోడు.. ఒంటినిండా రోల్డ్‌గోల్డు

### పాతబస్తీ సూర్యాభాయ్ ధరించేదంతా నకిలీ పసిడి
### ఐటీ అధికారుల విచారణలో గుట్టురట్టు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్ పాతబస్తీ నివాసి సూర్యాభాయ్ ఎలియాస్ పల్లపు సురేశ్ కుమార్ 3 కిలోల బంగారు ఆభరణాలతో మెరిసిపోతుంటాడు.. టీవీ సీరియళ్లు, సినిమాల్లోనూ నటిస్తుంటాడు.. యూట్యూబర్లకు ఇంటర్వ్యూలు ఇస్తుంటాడు.. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటాడు. ఇదంతా చూసిన జనాలు ఈ బంగారుబుల్లోడు చాలా రిచ్చు అనుకునేవారు. కానీ, ఆదాయ పన్నుశాఖ అధికారులు మెరిసేదంతా బంగారం కాదని, అతను 'రోల్డ్‌గోల్డ్‌మ్యాన్' అని తేల్చడంతో అవాక్కయ్యారు. ఈ మోసం.. మరో గోల్డ్‌మ్యాన్ ఇచ్చిన సమాచారంతోనే బయటపడటం విశేషం. ఆదాయ పన్నుశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ శేరిలింగంపల్లికి చెందిన కొండా విజయ్‌కుమార్ దిల్లీ విమానాశ్రయంలో ఒంటిపై సుమారు 3 కిలోల బంగారు ఆభరణాలతో పట్టుబడ్డాడు. ఆదాయ పన్నుశాఖ అధికారులు అదుపులోకి తీసుకొని విచారించగా.. అందులో 1.4 కిలోల ఆభరణాలకు సరైన లెక్కలు చూపలేదు. అతడి సెల్‌ఫోన్‌లో సూర్యాభాయ్ ఫోన్ నంబర్, ఫొటోలు గుర్తించి హైదరాబాద్ ఐటీ అధికారులకు సమాచారమిచ్చారు. వారు సూర్యాభాయ్‌ని పిలిపించి విచారణ జరిపారు. అతడి ఒంటిపై 32 సెట్ల ఆభరణాలున్నట్టు గుర్తించి ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పాడు. దీంతో వాటిని పరీక్షించగా.. అవన్నీ బంగారు పూతతో తయారు చేసినట్టు తేలింది. వాటివిలువ కేవలం రూ.3 లక్షలేనని నిగ్గు తేల్చారు. పాపులారిటీ కోసమే గోల్డ్‌మ్యాన్ అవతారమెత్తినట్టు అధికారులు తెలిపారు.

## జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### మహిళ మృతి - ఆరుగురికి తీవ్ర గాయాలు
### 4 గంటల పాటు ఎవరూ గుర్తించని వైనం

**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** వారంతా కూలీలు. ఛత్తీస్‌గఢ్ నుంచి పనుల కోసం పోలవరం జిల్లాకు వచ్చారు. నెలరోజులు రెక్కలుముక్కలు చేసుకున్నారు. వచ్చిన కాస్త డబ్బుతో ఇంటి వద్ద ఉన్న పిల్లాపాపలను సంతోషంగా చూసుకోవాలని సొంతూరుకు బయలుదేరగా.. ప్రమాదానికి గురయ్యారు. అందులో ఒకరు మృతి చెందారు. డ్రైవర్‌తో సహా మిగతా 12 మంది స్పృహతప్పి 4 గంటలపాటు వాహనంలోనే ఉండిపోయారు. ఈ ఘటన ఏడుగురాళ్లపల్లి-బొడ్డుగూడెం గ్రామాల మధ్య జాతీయ రహదారి-30పై జరిగింది. సుకుమా జిల్లా కట్టేకల్యాణ్ గ్రామానికి చెందిన 13 మంది కూలీలు ఎటపాక మండలం నందిగామలో మిర్చి కోతకు వచ్చి.. శనివారం స్వగ్రామానికి బయలుదేరారు. వీరి వాహనం శనివారం అర్ధరాత్రి దాటాక 2.30 గంటలకు ఏడుగురాళ్లపల్లి- బొడ్డుగూడెం గ్రామాల ఉన్న కల్వర్టును వేగంగా ఢీకొంది. అనంతరం ప్రయాణికులతో సహా ఎగిరి రహదారి దిగువన నీరులేని వాగులో పడిపోయింది. రోడ్డుపై ప్రమాద ఆనవాళ్లు లేకపోవడంతో ఎవరూ వీరిని గుర్తించలేదు. చివరికి ఆదివారం తెల్లవారుజామున వాగు వైపు వెళ్లిన వారు గుర్తించి పోలీసులకు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలికి వచ్చే సరికి వాహనంలోని క్షతగాత్రులంతా స్పృహతప్పే ఉన్నారు. ఈ ఘటనలో మడకం జోగి (35) అక్కడికక్కడే మృతిచెందగా, ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఏడుగురాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, పరిస్థితి విషమంగా ఉన్న ఆరుగురిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. చింతూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోలవరం జిల్లాలో అత్యంత వేడుకగా పి-4 వార్షికోత్సవం

### స్ఫూర్తి కలిగించే రీతిలో మార్గదర్శకుల చొరవ - కలెక్టర్ కె. దినేష్ కుమార్ - ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి - ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి

**రంపచోడవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సోమవారం సాయంత్రం స్థానిక ఐటిడిఎ పీఓ కార్యాలయ ఆవరణలో పి-4 వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని చింతూరు, రంపచోడవరం ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 2047 విజన్‌లో భాగంగా పి--4 కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజంలో 10 శాతం మంది మార్గదర్శకులు ముందుకు వచ్చి, వెనుకబడిన 20 శాతం కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. 2026-27 బడ్జెట్‌లో పోలవరం జిల్లాకు రూ.3 వేల కోట్ల గ్రాంట్ కేటాయించడం అభివృద్ధికి శుభ సూచకమని అన్నారు. సభాధ్యక్షురాలు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడని, పి-4 కార్యక్రమం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కొత్త దిశలో అడుగులు వేయబడుతున్నాయని అన్నారు. ప్రతి కుటుంబాన్ని దత్తత తీసుకునే విధంగా ప్రజలను ప్రోత్సహిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్థానికంగా ఉండడం వల్ల ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త తయారు చేయడం ప్రభుత్వ లక్ష్యమని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బుజ్జి రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా పి-4 కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ముందుకు రావాలని, గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.

**మార్గదర్శకుల సందేశం :** మార్గదర్శి సమ్మర్టన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వినయ్ మాట్లాడుతూ స్థానిక ప్రజల మూల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. చింతూరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల మెరుగుదలకు పరికరాలు అందజేసి, 40 నుంచి 50 లక్షల రూపాయలు వ్యయం చేసినట్లు చెప్పారు. గ్రామాల్లో లైటింగ్, ఇతర మౌలిక సదుపాయాల కోసం కోటి రూపాయల వ్యయం చేసినట్లు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు, దాతల సహకారంతో ఈ కార్యక్రమాలు సాధ్యమయ్యాయని చెప్పారు. జమల్ ఖాన్ నేతృత్వంలో 70 నుంచి 80 బోర్లు త్రవ్వించడం, మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, గ్రామీణ రహదారుల మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. త్రి-ఫేస్ విద్యుత్, వ్యవసాయ ప్రోత్సాహ కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావచ్చని, 2047 నాటికి పోలవరం జిల్లా ఆర్థికంగా బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బొచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ పి-4 కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు, మార్గదర్శకాలను వివరించారు. చింతూరు ప్రాంతంలో పి 4 ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు.



**లబ్ధిదారుల స్పందనలు :** ఈ సందర్భంగా పలువురు బంగారు కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు మాట్లాడుతూ పి-4 కార్యక్రమం ద్వారా తమ జీవన విధానంలో వచ్చిన మార్పులను వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పి-4 ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడిందని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో అందుతున్న సౌకర్యాలతో గ్రామీణ ప్రజలకు నూతన ఆశలు కలిగాయని పేర్కొన్నారు. వర్చువల్ ప్రోగ్రాం ద్వారా గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారి లైవ్ ద్వారా వారి ప్రసంగం పి -4 పై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, ఐటిడిఎ ఏ పీఓ జనరల్ డివిస్వి రమణ, డిఎం అండ్ హెచ్ఓ పి.సరిత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్లు షరీఫ్, రుక్మాండయ్య,ఎన్జీవోలు జమల్ ఖాన్, మంగతాయారు, నవీన్, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ పెద్దిరాజు, ఎంపీటీసీ ఉలవల లక్ష్మి,ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ నాయకులు స్వప్న కుమారి, తీగల ప్రభ, బాపిరాజు, లోత లక్ష్మణ్, కారం సురేష్, జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తాసిల్దారులు,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మార్గదర్శకులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువజన సంఘాల సభ్యులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కంచర్ల సూర్య ప్రకాష్ 49వ జన్మదిన వేడుకలు



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జ్ఞాన సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ కంచర్ల సూర్య ప్రకాష్ 49వ జన్మదిన వేడుకలు పాఠశాల ప్రాంగణంలో వేద పండితుల ఆశీర్వాదాలతో, పాఠశాల డైరెక్టర్ ఫౌండర్ బొడ్డేటి సురేష్ ప్రిన్సిపాల్ బొడ్డేటి వరలక్ష్మి, బంధుమిత్రుల, పాఠశాల సిబ్బంది విద్యార్థుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు, అతిథులు, బంధుమిత్రులు చైర్మన్ కంచర్ల సూర్య ప్రకాష్‌కి ప్రత్యేక శుభాభినందనలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. అంతే కాకుండా తమ పాఠశాలలో గర్భవతిగా ఉన్న ఉపాధ్యాయురాలికి శ్రీమంతం కార్యక్రమం కంచర్ల సూర్యప్రకాష్, కంచర్ల అన్నపూర్ణ దంపతులు బొడ్డేటి సురేష్, బొడ్డేటి వరలక్ష్మి దంపతులు చేతుల మీదుగా నిర్వహించారు.కంచర్ల సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఈ విద్యాలయం ముందు ముందు ఇంకా రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తేవాలని త్వరలో ఈ పాఠశాల కళాశాల స్థాయికి రావాలని ఆకాంక్షించారు.అనంతరం భారీ కేకు కట్ చేసి ఆనంద వేడుకలను విద్యార్థులు పాఠశాల సిబ్బందితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దలు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## దేవీపట్నం మండలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహప్రవేశాలు





**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన జన్ మాన్ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 250,893 గృహప్రవేశంలు లబ్ధిదారులకు అందజేయడం జరిగినది దీనిలో భాగంగానే దేవీపట్నం మండలం దేవారం గ్రామపంచాయతీ పోతవరం గ్రామం పల్లాలదుర్గ సుబ్బారెడ్డి లబ్ధిదారులు అయినటువంటి ఈ కుటుంబమునకు స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు ఆధ్వర్యంలో గృహప్రవేశం చేయడం జరిగినది మండలంలో సుమారు 376 ఇల్లు శాంక్షన్ కాగా బేస్మెంట్ లెవెల్ లో 38 బేస్మెంట్ లెవల్లో 402 ప్రూఫ్ లెవెల్ 135 ప్రూఫ్ కాస్ట్ 12 కంప్లేషన్ 59 లెవెల్ లో ఉండడం జరిగినది ఈ గృహప్రవేశ కార్యక్రమాన్ని దేవారం పోతవరం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర, దేవిపట్నం మండలం బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర, జనసేన మండల అధ్యక్షులు చారపు రాయుడు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అయినాల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది నూతన గృహాలకు కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాజు, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ బాదంపూడి రాజు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు లబ్ధిదారులు స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం, 31 మార్చి 2026



## ఉచిత బస్సు పథకం మహిళలకు

# వరమా? అవమానమా?



### ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యంపై మహిళల ఆగ్రహం

**బిక్కవోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న మహిళల ఉచిత బస్సు పథకంపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తోంది. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్త్రీ శక్తి" పథకం ఆచరణలో మాత్రం అవమానాలకు కారణమవుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో చాలా సేపటి నుంచి బస్సు కోసం ఎదురు చూస్తున్న మహిళలకు ఞూా05 0035 నంబర్ గల ఆర్టీసీ బస్సు రావడంతో ఉపశమనం కలిగింది. అయితే బస్సు స్టాప్ వద్ద ఆగాల్సిన డ్రైవర్, స్టాప్‌కు దూరంగా బస్సును నిలిపి దిగే వారిని దింపేసి వెంటనే బస్సును ముందుకు నడిపించడంతో అక్కడ ఉన్న మహిళలు షాక్‌కు గురయ్యారు. బస్సు ఎక్కేందుకు పరుగులు తీస్తూ ప్రశ్నించిన మహిళలకు డ్రైవర్, కండక్టర్‌లు "బస్సులో ఖాళీ లేదు... ఆగదు" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. గంటల తరబడి వేచి చూసిన తర్వాత కూడా ఈ విధంగా అవమానకరంగా ప్రవర్తించడం మహిళల మనోభావాలను దెబ్బతీసిందని వారు పేర్కొన్నారు.

**ఉచితం పేరుతో అవమానం ఎందుకు?**

ఈ పరిస్థితి పై మహిళలు మాట్లాడుతూ డబ్బులు చెల్లించి ప్రయాణించినప్పుడు ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురుకాలేదని, ఇప్పుడు ఉచిత ప్రయాణం పేరుతో తమను తక్కువగా చూస్తున్నారని మండిపడ్డారు. రాత్రి వేళల్లో కూడా బస్సులు ఆగకపోతే తమ భద్రత ఎలా ఉంటుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నిస్తున్నారు.

**పథకం అమలు లోపాలపై విమర్శలు**

ఈ ఘటనతో ఉచిత బస్సు పథకం అమలులో ఉన్న లోపాలు బహిర్గతమయ్యాయి. సరిపడా బస్సులు లేకపోవడం, సమయపాలనలో గందరగోళం, సిబ్బంది వైఖరి వెరసి అన్నీ కలిపి మహిళలకు ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయి.

**అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి**

ఈ ఘటనపై సంబంధిత ఆర్టీసీ ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అదేవిధంగా బస్సుల సంఖ్య పెంచడం, సమయపాలన కచ్చితంగా అమలు చేయడం, సిబ్బందికి మహిళల పట్ల మర్యాదపూర్వక ప్రవర్తనపై శిక్షణ ఇవ్వడం అత్యవసరమని సూచిస్తున్నారు. మహిళల సాధికారత కోసం తీసుకొచ్చిన పథకం నిజంగా వారికి గౌరవాన్ని కలిగించేలా ఉండాలి గానీ అవమానానికి దారితీయకూడదనే అభిప్రాయం సామాజిక వర్గాల్లో వ్యక్తమవుతోంది.

కాకినాడకు చెందిన నేను పని విషయమై బంధువుల ఇంటికి రాయవరం వెళ్లాను. తిరుగు ప్రయాణంలో బలభద్రపురం చేరగా చాలా సేపు బస్సుల కోసం ఎదురు చూడగా అప్పటికే సాయంత్రం 7 గంటలు అవడంతో చీకటి పడిపోయింది. తెలియని ప్రదేశం, రాత్రి సమయం భయం వేసింది. బస్సు వస్తుందేమో అని ఎంతో ఆత్రుతగా రోడ్డుపై ఎదురు చూస్తూ నిలబడ్డాను. ఆర్టీసీ బస్సు కనిపించడంతో కొంచెం ఊపిరి పీల్చుకున్నాను. బస్సు దగ్గరకు రాగానే చేతులు ఊపుతూ ఆపమని కోరినా... డ్రైవర్ బస్సును ఆపకుండా ముందుకు తీసుకెళ్లిపోయాడు. ఆ క్షణంలో నాకు కలిగిన నిరాశ, భయం మాటల్లో చెప్పలేనిది. అక్కడ ఒంటరిగా నిలబడి ఉండగా నా పరిస్థితి పై భయం వేసింది. ఇంట్లో తల్లిదండ్రులు కూడా నేను ఇంకా రాలేదని తీవ్రంగా కంగారు పడాల్సి వచ్చింది. ఒక అమ్మాయి రాత్రివేళల్లో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడం ఎంత కష్టమో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఉచిత బస్సు పథకం మహిళల కోసం అన్నా...



ఇలాంటి నిర్లక్ష్యంతో బస్సులు ఆపకపోతే మా భద్రత ఎక్కడ? మాకు సౌకర్యం కల్పించాల్సిన పథకం... భయాన్ని పెంచేలా మారకూడదని కోరుకుంటున్నాను.

**డి.సౌజన్య, కాకినాడ.**

# మండపేటలో 1104 టిడ్కో గృహాల గృహప్రవేశాలు : కలెక్టర్

### 6128 ఇళ్లకు నాంది పలికిన ఘనత కూటమి ప్రభుత్వనిధి : ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. సోమవారం మండపేట మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపుంతలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు లు లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించగా, అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన - ఎన్టీఆర్ నగర్ అర్బన్ పథకాల కింద మండపేటలోని గొల్లపుంత, వేగుళ్ళ వీర్రాజు కాలనీలలో మొత్తం 6128 గృహాలను గ్రౌండింగ్ చేయగా, ఇప్పటికే 5024 గృహాలను లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. సోమవారం నూతనంగా మరో 1104 గృహాలను అందజేసినట్లు పేర్కొన్నారు. టిడ్కో కాలనీలలో డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. అదనంగా బృందాన్ని నియమించి పారిశుధ్య నిర్వహణను మెరుగుపరుస్తామని తెలిపారు. డ్రైనేజీ సమస్యలను మున్సిపల్ నిధులతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అదనపు నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈ లేఅవుట్ విశాలంగా ఉందని, మౌలిక వసతులతో పాటు ఉద్యానవనాలు, ఆట స్థలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గృహ సముదాయాలలో పెండింగ్‌లో ఉన్న సుమారు 10 శాతం సెప్టిక్ ట్యాంక్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని, నీటి సమస్య ఎక్కడా లేదని స్పష్టం చేశారు.గృహాలకు సంబంధించి బ్యాంకులతో లోన్ లింక్ కాని వారు ఉంటే వెంటనే లింక్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఈ గృహ సముదాయంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు దిశగా కృషి చేస్తామని, ఆర్టీసీతో చర్చించి కాలనీకి సమీపంగా బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఇప్పటికే చాలా మంది లబ్ధిదారులు గృహాలలో నివాసం ఉంటున్నారని, మిగిలిన వారు కూడా త్వరగా వచ్చి నివసించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014లో టిడ్కో గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫేజ్--xలో భాగంగా మండపేటలో 4064 గృహాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయించామని, ఇంకా మిగిలిన లబ్ధిదారులను దృష్టిలో ఉంచుకొని ఫేజ్--xxలో 2212 గృహాలను సాంక్షన్ చేయించేలా కృషి చేసినట్లు తెలిపారు. టీడీపి ప్రభుత్వ హయాంలోనే 4064 గృహాల నిర్మాణాలు పూర్తి చేసి, టాయిలెట్‌లకు బయటి పైప్‌లైన్ కనెక్షన్లు మినహా మిగతా అన్ని పనులు పూర్తిచేశామని పేర్కొన్నారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన పనులను వేగంగా పూర్తి చేస్తోందన్నారు. ఇప్పటికే 5024 గృహాలను లబ్ధిదారులకు అంద జేసినట్లు, సోమవారం మరో 1104 గృహాలను అప్పగించడం జరిగిందని తెలిపారు.టిడ్కో కాలనీలో గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేసినట్లు, త్వరలోనే సిబ్బందంతా అక్కడే పనిచేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జోగేశ్వర రావు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, మండపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారి సిహెచ్ నాగ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు, తహసీల్దార్ తేజేశ్వరరావు, కపిలేశ్వరపురం తహసీల్దార్ శ్రీనివాస్, ఏపీ టిడ్కో అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి చట్టబద్ధత పేరుతో కూటమి ప్రభుత్వం హైడ్రామా ఆడుతోంది

### ఇప్పుడు గ్యాస్ కొరత మీరు ఎప్పుడో కొట్టారు గ్యాస్ - ప్రజలు అన్ని గమనిస్తున్నారు : ఎమ్మెల్సీ తోట

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమరావతి చట్టబద్ధత పేరుతో కూటమి ప్రభుత్వం హైడ్రామా ఆడుతోందని రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విమర్శించారు. వీరు చేసే జిమ్మిక్కులు అన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. తగిన సమయంలో తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. దోచుకోవడానికి అమరావతి అంశం తెర పైకి తెచ్చారని దుయ్యబట్టారు.అమరావతి పేరుతో లక్షల కోట్లు కూటమి ప్రభుత్వం దోచుకుంటుందని ఆరోపించారు. మండపేట విజయ లక్ష్మీ నగర్ లోని వైసిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసన సభ లో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తున్నామంటూ తీర్మానం చేయడాన్ని తీవ్రంగా ఎద్దేవా చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తున్నామంటూ ప్రస్తావించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటివరకు రాజధాని అమరావతికి చట్టబద్ధత లేదా అంటూ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రజలను మాయ చేయడానికి అమరావతి రాజధాని అంటూ మసిపూసి మారేడు కాయ చేస్తున్నారే తప్ప అభివృద్ధి చేసిన సంఘటన ఎక్కడా లేదనీ విమర్శించారు. కూటమి ప్రవేశపెట్టే తీర్మానాలన్నీ జగన్మోహన్ రెడ్డి ని , వైసిపి పార్టీ ని విమర్శించడానికి తప్ప మరి ఏదైనా ఉందా అని ఎద్దేవా చేశారు. గతంలో ఐదు సంవత్సరాలు ప్రభుత్వ అధికారంలో ఉండి కూడా అమరావతి ని చట్టబద్ధం చేస్తూ తీర్మానం ఎందుకు చేయలేదనీ ప్రశ్నించారు. చంద్రబాబు అమరావతిని , పోలవరాన్ని ఏటీఎం కార్డుల దోచుకు తినడానికే వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇదే విషయం ప్రధానమంత్రి ఆరోజే చెప్పారన్నారు. అమరావతి పేరుతో లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని



చెప్పి అందులో కమిషన్లను కోసం చంద్ర బాబు తన వారికి టెండర్లు ఇచ్చుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏంటి అవి ఎంత వరకు అమలు చేశారనీ నిలదీశారు. అసలు అమలు కానీ హామీలు ఎందుకు చేశారని నిలదీశారు. 50 ఏళ్లు నిండిన మహిళలకు పింఛను ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. సంవత్సరానికి మూడు బండలు ఉచితం అన్నారు ఇప్పుడు గ్యాస్ కొరత పడితే మీరు ఎప్పుడో గ్యాస్ మాటలతో కొరత చూపించారు అన్నారు.ప్రతి మహిళ కు నెల కు 15 వందలు ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. హామీ పై ప్రజలు నిలదీస్తారనే భయం కూటమి నేతలకు ఉందన్నారు.ఇవన్నీ కప్పి పుచ్చుకొనేందుకు తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు పీజు రీయిబర్స్ మెంట్ బకాయిలు , 50 సంవత్సరాలకే ఇస్తానన్న పెన్షన్,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు అన్ని మర్చిపోయారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిపేందుకు చంద్రబాబు ఏ అర్హత ఉందన్నారు. పార్టీ పెట్టని వారు పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారు ఆవిర్భావ దినోత్సవం చేయవచ్చా అంటూ ప్రశ్నించారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్టీ రామారావు చనిపోలేదన్నారు. వీరే చంపేశారన్నారు. ముఖ్యమంత్రి గా దింపేశారన్నారు. ఆయన మీద చెప్పులు విసిరి మానసిక శోభకు గురిచేసి ఆయన మృతికి కరకులయ్యారని దుయ్యబట్టారు. చంద్రబాబు ఆవిర్భావ దినోత్సవం చేసుకుంటున్నారంటే జనం నవ్వుకుంటున్నారనీ ఎద్దేవా చేశారు. పేదలకు ఆరోగ్యశ్రీని దూరం చేశారనీ ఆరోపించారు. కోట్ల నిధులు ఎగవేత ద్వారా ఆరోగ్య సేవలు అందక పేదలు పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారనీ దుయ్యబట్టారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని మోసం చేశారన్నారు. సుమారు ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చిన మాట అడిగితే సమాధానం లేదని పేర్కొన్నారు. ఎవరికిచ్చారో ఏ కంపెనీలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. అమరావతి నీటి మునక వల్ల ఎంత ఇబ్బందో ఇప్పటికే ప్రజలు గమనించారని చెప్పారు. బాబు తాబేదారులకు లబ్ధి చేకూర్చే ఆలోచనలో భాగంగానే కూటమి ప్రభుత్వం అమరావతి హై డ్రామా చేస్తుందనీ విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్రవైసిపి కార్యదర్శి కర్రి పాపారాయుడు, జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు పిల్ల వీరబాబు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మందపల్లి రవి కుమార్ మెండు బాపిరాజు పోతంశెట్టి ప్రసాద్ జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట అయ్యప్ప, నియోజకవర్గ వైసీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు పలివెల మధు, నియోజకవర్గ వైసిపి మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్ వల్లీ సాహెబ్, మాజీ కౌన్సిల్ ముమ్మిడివరపు బాపిరాజు, మేడిశెట్టి దుర్గారావు, సీతానగరం సర్పంచ్ వరదా చక్రవర్తి, సాధనాల శివ భగవాన్, వై రామకృష్ణ , యారమటి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ ఆరంభం వేళ


### యువత బెట్టింగ్ రాయుళ్ల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలి
### బెట్టింగ్ పేరుతో అమాయకులను మోసంచేస్తే చట్టపరమైన చర్యలు
### జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన నిఘా : - జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐపీఎల్ ఆరంభం వేళ యువత బెట్టింగ్ రాయుళ్ళ మోసపూరిత వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ సూచించారు. క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. బెట్టింగ్ పేరుతో అమాయకులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని,జిల్లా వ్యాప్తంగా బెట్టింగ్ పై ప్రత్యేక నిఘా - నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 112కు కాల్ చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లను ఆసరాగా చేసుకొని, అమాయక ప్రజలు, యువతను లక్ష్యంగా చేసుకుని "సులభంగా డబ్బు సంపాదించవచ్చు" అనే మాయ మాటలతో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.బెట్టింగ్ అనేది కేవలం డబ్బు పోగొట్టుకోవడం మాత్రమే కాదు, అది మానసిక ఒత్తిడికి, కుటుంబ కలహాలకు, ఆత్మహత్యలకు దారితీస్తుంది. బెట్టింగ్ యాప్‌లకు నో చెప్పండి.. మీ భవిష్యత్తును కాపాడుకోండి అని ఎస్పీ పిలుపునిచ్చారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఇది మీ కెరీర్‌పై ప్రభావం చూపుతుందని గుర్తుచేశారు. జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు. బెట్టింగ్ నిర్వహించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్ 112 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి కష్టార్జితాన్ని పోగొట్టుకోవద్దని ఆయన హెచ్చరించారు.

# ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారమే ధ్యేయం

### పిజిఆర్ఎస్‌లో 26 అర్జీలు స్వీకరించిన కలెక్టర్ కీర్తి చేకూరి



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పీజీఆర్ఎస్ ద్వారా పారదర్శక సేవలు నియోజకవర్గం పరిధిలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం ద్వారా సమస్యలకు త్వరితగతిన పరిష్కార మార్గం చూపించడం అధికారుల నిబద్ధతను ప్రతిబింబిస్తోందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.ప్రజల సంతృప్తి స్థాయి పెంపొందించడం, పరిపాలనపై విశ్వాసాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.సోమవారం మండపేట నియోజకవర్గం పరిధిలోని స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ కీర్తి చేకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, ప్రతి అర్జీపై సమగ్రంగా స్పందించి, తక్షణ చర్యలు చేపట్టే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తోందన్నారు. ప్రజలకు సులభంగా చేరువ కావడమే లక్ష్యంగా ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌లు, పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 26 అర్జీలు స్వీకరించినట్లు చెప్పారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందిన ప్రతి అర్జీపై పర్యవేక్షణ జరిపి, నిర్దిష్ట గడువులో పరిష్కారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాంకేతిక సౌకర్యాలను వినియోగిస్తూ ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు, "మీకోసం" వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలు స్వీకరిస్తున్నామని చెప్పారు. దీని ద్వారా ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.పీజీఆర్ఎస్ ప్రధాన ఉద్దేశ్యం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం మాత్రమే కాకుండా, పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుతత పెంపొందించడం, ప్రతి అర్జీకి సమగ్ర పరిష్కారం అందించడం, ప్రజా విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను గుర్తించి, మూల కారణాలను విశ్లేషించి, శాశ్వత పరిష్కారాల దిశగా చర్యలు తీసుకోవడం ద్వారా సమర్థవంతమైన పాలనను అందించడం లక్ష్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో డీఎల్‌డీవో పి. వీణా దేవి, మండపేట పుర పాలక సంఘం ప్రత్యేక అధికారి, రాజమహేంద్రవరం రీజినల్ ఆర్‌డి సిహెచ్ నాగ నరసింహరావు, కమీషనర్ టీవీ రంగారావు తహసిల్దార్ పి.తేజేశ్వరరావు, ఎంపీడీవో సత్యనారాయణ మూర్తి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం




### అచ్యుతాపురంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ

**కపిలేశ్వరపురం మండలం, విశ్వంవాయిస్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండలం అచ్యుతాపురంలో పలు అభివృద్ధి పనులను సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.7.35 లక్షలతో అచ్యుతాపురం పంచాయితీ వద్ద నిర్మించిన ప్రహారీ టాయిలెట్స్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం పదవీకాలం పూర్తికావస్తున్న అచ్యుతాపురం సర్పంచ్ రెడ్డి సుజాత వార్డు మెంబర్లను ఎమ్మెల్యే వేగుళ్ళ దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రెడ్డి ప్రసాద్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాచవరపు విజయకుమారి, కోరుమిల్లి సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, కాలేరు సర్పంచ్ దాయం కావేరి, మత్తాల మధుసూధనరావు, గుణ్ణం సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ధ్యేయం గా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు.

# చిప్పాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మజ్జిగ చలి వేంద్రం ఆరంభం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట కెపి రోడ్డు రావి చెట్టు సెంటర్ వద్ద సాయి తేజ సప్లయర్స్ అధినేత చిప్పాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు గత 8 సంవత్సరాలుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తొలి రోజు మజ్జిగ,రాస్నా శితల పానీయాన్ని వితరణ చేశరాన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ప్రసాద్, చిప్పాడ దుర్గాప్రసాద్, పొన్నాడ శ్రీనివాసరావు, ఐ ఎస్ ఎల్ దుర్గాప్రసాద్, గుణ్ణం బుజ్జయ్య, కొతల రామకృష్ణ, చిప్పాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ ద్వారా

# ఫిర్యాదుల పరిష్కారంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్) ద్వారా ప్రజల నుండి అందిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, హెచ్‌సీఎం ఎండోర్స్‌మెంట్ ద్వారా వచ్చిన అర్జీలలో పరిష్కరించబడిన వాటిపై జిల్లా పరిపాలన ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ సందర్భంగా, ఈ రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్.మహేష్ కుమార్ కలెక్టర్ కార్యాలయం నుండి అర్జీదారులతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్యల పరిష్కారంపై వారి స్పందనను తెలుసుకున్నారు. సఖినేటిపల్లి మండలానికి చెందిన పి. నరేంద్ర సమర్పించిన ఫిర్యాదు రెవెన్యూ శాఖ ఉద్యోగిపై సంబంధించినది. సంబంధిత అధికారుల ద్వారా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవడంతో సమస్య పరిష్కరించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీదారుతో మాట్లాడగా, సమస్యకు సముచిత పరిష్కారం లభించిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తపేట మండలానికి చెందిన రెడ్డి సుబ్రహ్మణ్యం సమర్పించిన అర్జీ రెవెన్యూ కోర్టు ఉత్తర్వుల అమలుకు సంబంధించినది. సంబంధిత విభాగం చర్యలు తీసుకుని కోర్టు ఆదేశాలను అమలు చేయడంతో సమస్య పరిష్కరించబడింది. కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడగా, తాను ఎదుర్కొన్న సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించిందని అర్జీదారు తెలిపారు. అమలాపురం మండలానికి చెందిన యనమడల మంగాయమ్మ సమర్పించిన ఫిర్యాదు గృహ నిర్మాణ పథకంలో ఇప్పటికే మంజూరైన ఇల్లు, లబ్ధిదారుల ఎంపికకు సంబంధించినది. సంబంధిత శాఖ అర్జీని పునఃసమీక్షించి సమస్యను పరిష్కరించింది. ఈ విషయంపై కలెక్టర్ మాట్లాడగా, తన సమస్యకు పరిష్కారం లభించిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్జీపై సమగ్రంగా విచారణ జరిపి పారదర్శకంగా పరిష్కారం అందించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. పిజిఆర్ఎస్ వేదిక ద్వారా ప్రజలు తమ సమస్యలను నమోదు చేయాలని సూచించారు.

రూ. 50 లక్షలతో దుగ్గుదూరులో

# బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభం

**గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆధునిక వైద్య సేవలు**

**బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ప్రారంభించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**

**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామంలో రూ. 50 లక్షల వ్యయంతో 15వ ఆర్థిక సంఘం నిధులతో ఏర్పాటు చేసిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌ను కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హెల్త్ యూనిట్ ద్వారా మండలంలోని ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధుల పరీక్షలు సహా అన్ని రకాల వైద్య పరీక్షలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను దగ్గరగా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ కె.వి సుబ్బరాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై సుప్రియ, డాక్టర్



జి స్వాతి, ల్యాబ్ టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ (పెద్ద), జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, కొప్పిశెట్టి స్వామి నాయుడు, డి.సి లకాని కృష్ణ చైతన్య, గ్రామ సర్పంచ్ పోతు వెంకటలక్ష్మి జ్యోతి కుమార్, రంపల రాజు, రెడ్డి శేషారావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం

**ఈతకోటలో రూ.1.62కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం : ఎమ్మెల్యే బండారు**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి పాలనలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంగా జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. సోమవారం ఈతకోటలో రూ.1.62కోట్లతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈతకోట పంచాయతీ ఏరియాలో మాట్ల సత్యనారాయణ ఇంటి నుంచి ఎన్ హెచ్16 వరకూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు రూ.50లక్షలతో నిర్మించిన సిసీ రోడ్లు, జనిపిరెడ్డి గంగారావు ఇంటి నుంచి ఆర్అండ్ బి రోడ్డు వరకూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు రూ.30లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈతకోట నుంచి ముమ్మిడివరప్పాడు వరకూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు రూ.82 లక్షలతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛఆంధ్ర, స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణలో తడిచెత్త, పొడిచెత్త సేకరణ కీలకమన్నారు. "చెత్త ఇవ్వండి... సరుకులు తీసుకోండి" అనే నినాదంతో స్వచ్ఛరథం ముందుకు వస్తుందన్నారు. సేకరించిన చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా తమ ఇంటి ముందుకు వచ్చిన స్వచ్ఛరథానికి ఇచ్చి అందుకు తగినట్టుగా నిత్యావసరాలు పొందవచ్చన్నారు. స్వచ్ఛరదం వద్ద ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను అందించిన వారికి ఎమ్మెల్యే స్వయంగా అందుకు తగిన నిత్యావసర వస్తువులను అందజేశారు. వ్యర్థాల నిర్వహణలో ప్రతీ పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# ప్రతీ కుటుంబం ఎదగాలి - ప్రతీ గ్రామం అభివృద్ధి చెందాలి అనేదే పీ-4 లక్ష్యం

**2047కు పేదరికం లేని సమాజం నిర్మించడమే ధ్యేయం**





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన పీ4 ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు 2047 వ సంవత్సరానికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తవుతున్న సమయానికి పేదరికం లేని సమాజం నిర్మించడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 కార్యక్రమాన్ని చేపట్టినట్లు కొత్తపేట ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన పీ4 ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజేశ్వరరావు,ఆకుల రామకృష్ణ మరియు 4 మండలల ఎంపీడీఓలు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ధనికులు, పేదల అభివృద్ధికి కృషి చేయాలనేదే పీ4 లక్ష్యం అన్నారు. ప్రతి కుటుంబం ఎదగాలి,ప్రతి యువకుడికి అవకాశాలు రావాలి,ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనేదే స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ఉద్దేశమన్నారు. ఆర్థికంగా స్థిరపడిన వారు మార్గదర్శులుగా, ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలు బంగారు కుటుంబాలుగా ఈ కార్యక్రమంలో ఉంటాయన్నారు. పీ4 అంటే ఆర్థిక సాయం మాత్రమే కాదని ఒక కుటుంబాన్ని దత్తత తీసుకోవచ్చని, ఒక గ్రామాన్ని అభివృద్ధి చేయవచ్చని,లేదా నైపుణ్య శిక్షణ ఇప్పించి ఉద్యోగ కల్పన చేయవచ్చని లేదా మరో రూపంలో సాయం అందించవచ్చన్నారు. గత ఒక సంవత్సరం కాలంలో కొత్తపేట నియోజకవర్గంలో పి4 కార్యక్రమం ద్వారా 8,629 బంగారు కుటుంబాలు నమోదు అయ్యాయన్నారు.ఇప్పటికే 1,995 కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకున్నారన్నారు. మార్గదర్శకులు అందర్నీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నానన్నారు. ఇప్పటి వరకు మొత్తం 372 మంది మార్గదర్శకులు ముందుకు వచ్చి సమాజ సేవలో భాగస్వాములు అయ్యారని కొనియాడారు. మరింత పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్రేయపురం మండలానికి చెందిన ఇద్దరు పీ4 మార్గదర్శకులు అల్లం వరప్రసాద్, కుసుంపూడి రామరాజులను సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. వారు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా వానపల్లికి చెందిన డి వి ఆర్ స్కూల్ అధినేత,డి.వెంకటేశ్వరరావు,తాజా ఉద్యోగ క్యాలెండర్ నేపథ్యంలో పలువురు నిరుద్యోగులకు కోచింగ్ కోసం సహాయం అందించనున్నట్లు ప్రకటించారు.అలాగే కట్టుంగ గ్రామానికి చెందిన కరుటూరి నాగేంద్ర గ్రామానికి చెందిన మక బేబీ కి రూ.5 వేలు, అంకంపాలెం గ్రామానికి చెందిన కుడప కృష్ణయ్య గ్రామానికి చెందిన మట్టా దానయ్య కి రూ. 5వేలు, వెలిచేరు గ్రామానికి చెందిన రాగిరెడ్డి సత్యనారాయణ అదే గ్రామానికి చెందిన సాలిశెట్టి కృష్ణవేణి రూ. 5వేలు, గూడెయ్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు వాడపాలెంకు చెందిన ఆదిలక్ష్మి (ఒంటరి మహిళ) కి నెలకు రూ. 2,000/చొప్పున సహాయం అందించారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మార్గదర్శులను ప్రశంసించారు. అనంతరం పీ4 వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న లైవ్ కార్యక్రమాన్ని అందరితో కలసి వీక్షించారు.

# పిల్లలు పుట్టిన తర్వాత మళ్ళీ పెళ్లి చూపులు

**రాజధాని పేరుతో కూటమిప్రభుత్వం పెద్ద స్కాం చేస్తుంది**

**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం వైఎస్ఆర్సీపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజధాని విషయంలో తీర్మానం చేసిన తీరు పిల్లలు పుట్టిన తర్వాత మళ్లీ పెళ్లి చూపులు చేసినట్టు ఉందని ఆయన అన్నారు. రాజధాని పేరుతో కూటమి ప్రభుత్వం అతిపెద్ద స్కామ్ చేస్తుందని అలాగే పాత రైతులకు న్యాయం చేయకుండా కొత్త రైతులను బాగు చేయడానికి చంద్రబాబు గారు ప్రయత్నిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే 2014 నుంచి 2019 మధ్యలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉండగా అమరావతిని రాజధానిగా తీర్మానం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కూటమి ఎమ్మెల్యేలు అందరూ అంటున్న కేవలం పులివెందుల ఎమ్మెల్యే ఒక్క ఎమ్మెల్యే అయిన జగన్ మోహన్ రెడ్డి ని చూసి మీరు అందరూ ఎందుకు అంత భయపడుతున్నారని అన్నారు. అలాగే కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానంద రావు మరియు అతని తమ్ముడు బండారు శ్రీనివాస్ కలసి నియోజకవర్గంలో బెల్ట్ షాపులు లిక్కర్ మరియు మట్టి ఇసుక మాఫియా వంటివి కలిపి చేసుకుంటూ అవినీతిమయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తానన్న చంద్రబాబు నాయుడు మీరు బెల్ట్ ఎప్పుడు తీస్తారో చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

1వ తరగతిలో ఉచిత ప్రవేశం కోసం మొదటి పేజ్‌లో

# 44 మంది విద్యార్థుల ఉచిత సీట్‌కు సెలెక్ట్



**మండల విద్యా శాఖాధికారులు**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండల విద్యాశాఖ సార్ టీ ఈ 12 (1) సి 2026-27 విద్యా సంవత్సరంనకు సంబందించి 1వ తరగతిలో ఉచిత ప్రవేశం కోసం మొదటి పేజ్ లో 44 మంది విద్యార్థుల ఉచిత సీట్ కు సెలెక్ట్ చేయడం జరిగినది. మొదటి పేజ్‌లో సెలెక్ట్ అయినా విద్యార్థులు వివరములను సెలక్ట్ కాబడిన ఆయా ప్రవేట్ పాఠశాలలకు పంపడం జరిగినది. మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నుండి సెలెక్ట్ కాబడిన విద్యార్థుల తల్లి తండ్రులకు ఫోన్ ద్వారా తెలియ చేయడం జరిగినది. విద్యార్థి ఉచిత ప్రవేశం పొందిన పాఠశాలకు అర్హతకు గల ధ్రువపత్రాలను తీసుకుని వెళ్లి అడ్మిషన్ పొందవలసినదిగా తెలియ చేయడమైనది. ఉచిత ప్రవేశం చివరి తేదీ ఏప్రిల్ 7 (07.04.2026).అని మండల విద్యా శాఖాధికారులు తెలియచేయడమైనది.

మండలంలో ఎటువంటి ప్రోగ్రామ్‌లలో

# డిజే సౌండ్ సిస్టం పెట్టుకొనుటకు అనుమతులు లేవు

**కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళి మోహన్ పర్యవేక్షణలో కొత్తపేట పోలీస్ స్టేషన్లో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్. విద్యా సాగర్, కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర కొత్తపేట మండలం లో డీజే సౌండ్ సిస్టమ్ యజమానులు సుమారు 20 మంది తో మీటింగ్ ఏర్పాటు చేసి కొత్తపేట మండలం లో ఎటువంటి ప్రోగ్రామ్ లలో డీజే సౌండ్ సిస్టం పెట్టుకొనుటకు అనుమతులు లేవు. డీజే పెట్టిన యెడల వారి పై పోలీస్ వారు చట్ట పరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి సదరు డీజేలు సీజ్ చేయడం జరుగుతుంది అని హెచ్చరించడమైనది. దీనిపై సదరు డీజే యజమానులు కూడా అంగీకారం తెలిపారని కొత్తపేట ఎస్సై జి సురేంద్ర తెలియజేశారు.

# ఐఎస్‌వో గుర్తింపు సాధించిన రావులపాలెం పంచాయతీకి అభినందనలు

**సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ మునిరెడ్డికి సన్మానం**



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఐఎస్‌వో గుర్తింపు సాధించిన రావులపాలెం గ్రామ పంచాయతీకి సంబంధించిన సర్పంచ్ తాడేపల్లి నాగమణి , ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారికి పూలదండలు వేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.గ్రామంలో పరిశుభ్రత, అభివృద్ధి, పారదర్శక పాలనలో ఉన్నత ప్రమాణాలు పాటించడం వల్లే ఐఎస్‌వో గుర్తింపు సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి విజయాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామ సిబ్బందిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణం సందర్భంగా

# రాముల వారిని దర్శించుకున్న వైకాపా నేతలు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** మాచవరం గ్రామం పోతాయిలంక పెచ్చెట్టి వారి పాలెం శ్రీ సీతారాములు కళ్యాణం సందర్భంగా స్వామివారిని సోమవారం పి.గన్నవరం నియోజకవర్గం కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు దర్శనం చేసుకున్నారు. ఆయనతోపాటు మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు వాసంశెట్టి తాతాజీ, సోషల్ మీడియా అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, బీసీ సెల్ అధ్యక్షుడు మట్టపర్తి హరి, మట్టపర్తి బాలాజీ, కర్రి సుబ్రమణ్యం, రామక్రిష్ణ చౌదరి పెచ్చెట్టి శ్రీనివాసరావు, మట్టపర్తి బాలాజీ, పెచ్చెట్టి శంకరం, చప్పిడి శ్రీనివాసరావు, పెచ్చెట్టి శ్రీను, వెంకటేశ్వరరావు, గుత్తుల రుద్రయ్య, పెచ్చేటి బాలు తదితరులు శ్రీ సీతారాముల కళ్యాణ సందర్భంగా శ్రీరాములవారిని దర్శించుకున్నారు.

# గనిశెట్టి రామారావుకి ఘన నివాళులు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గనిశెట్టి రామారావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు కొత్తపేటలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో రామారావు చేసిన సేవలనుకొనియాడారు 1985లో అప్పటి ఎమ్మెల్యే ఐ యస్ రాజు ఎన్నికల్లో రామారావు కీలకంగా వ్యవహరించారు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీకి సుదీర్ఘ కాలం సేవలందించిన రామారావు జ్ఞాపకాలును గుర్తు చేసుకున్నారు కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ విద్య ఆదినారాయణ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, కొత్తపేట టిడిపి అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎలిశెట్టి ప్రభాకర్, సీనియర్ టిడిపి నాయకులు అద్దంకి చంటిబాబు, బూసి విష్ణు మూర్తి, ముద్రగడ ఫణిరాజు, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు బూసి వెంకటరామన్, శీలం సూర్య చంద్రరావు, నిమ్మకాయల చిన్నయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి సర్పంచ్‌ని ఘనంగా సన్మానించిన గ్రామ ప్రజలు



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్‌ను(దేవి) సెంటర్ నందు గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు సర్పంచ్ గ్రామనికి చేసిన సేవలను కీర్తించి సమాజ సేవే తన సేవగా భావించారని కొంతమంది కొనియాడారు ఈ కార్యాక్రమం లో రేలంగి ముకుందరావు కంచర్ల బాబులు దంపతులుకరాటం నాని (సురేష్)సాపిరెడ్డి తాతజీ గుర్రం ధర్మరాజు కరాటం దొరబాబు, కరాటం సూర్య భాస్కరరావు, కొలిశెట్టి ప్రకాష్, కెమనోహర్ కరాటం వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీను, కె.గణపతి, అల్లాడి సత్తిబాబు, కరాటం స్వామి నాయుడు, వై.బాబులు,అబ్బిరెడ్డి రాముడు తదితరుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరాటం మాట్లాడుతూ నా గ్రామప్రజలందరికీ నీను ఎప్పటికీ రుణపడి ఉంటాను అని నీను ఎప్పుడూ ప్రజప్రతినిదిగా కాకుండా మీకు నిత్య సేవకుడుగా ఉంటాని మీ అబిమానం ఎప్పుడూ నాపై ఇలానే ఉండాలని కోరారు.

# దివ్యాంగ పిల్లల త్వరిత గుర్తింపు

**ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త యొక్క బాధ్యత**





**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలో పెనికేరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ వద్ద కార్యకర్తలకు పారా సిబిఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమారావు అధ్యక్షతన చిన్నారుల త్వరిత గుర్తింపు, సమన్వయంపై శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు సంవత్సరాలలోపు దివ్యాంగ పిల్లల త్వరిత గుర్తింపు ప్రతి అంగన్వాడి కార్యకర్త యొక్క బాధ్యతని, మూడు సంవత్సరాలలోపు అంగవైకల్యం గల పిల్లలను తొందరగా గుర్తించగల్గుతే తగిన విధముగా చర్యలు తీసుకుని వికలాంగత్వ తీవ్రతను తగ్గించవచ్చు అన్నారు. పెనికేరు సూపర్వైజర్ సత్యవేణి మాట్లాడుతూ పారా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్ కార్యక్రమాలపై కలెక్టర్ దిశానిర్దేశం

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలో ప్రజల భూ సంబంధిత సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్ పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్.మహేష్ కుమార్ అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 178 అర్జీలు అందినట్లు తెలిపారు. ప్రతి అర్జీపై వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులతో సమస్యల స్వరూపం, పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం అందించాలని సూచించారు. సమస్య పరిష్కారం అయిన వెంటనే అర్జీదారునికి సమాచారం అందించడంతో పాటు, పరిష్కారం కాని అర్జీలకు కారణాలను స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు. డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాలకు సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరై స్థానిక స్థాయిలోనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు పైస్థాయికి వెళ్లే అవసరం లేకుండా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జి. మమ్మీ, డ్వామా పీడీ ఎస్. మధుసూదన్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న పి-4 కార్యక్రమం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "జీరో పావర్టీ - పి-4 పాలసీ" కాకినాడ రూరల్ నియోజకవర్గంలో అద్భుత ఫలితాలను ఇస్తోంది. 2025 ఉగాది పర్వదినాన 'స్వర్ణ ఆంధ్ర--2047' లక్ష్యంతో ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమం ఇప్పుడు విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. సోమవారం కాకినాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పసపులేటి సతీష్‌ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ముఖ్య అతిథిగా పాల్గొని, గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని వెల్లడించారు. సమాజంలోని సంపన్న వర్గాలు (టాప్ 10శాతం) తమ వంతు బాధ్యతగా అట్టడుగున ఉన్న 20శాతం పేద కుటుంబాలను (బంగారు కుటుంబాలు) ఆదుకోవడమే ఈ విధానం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని, ప్రభుత్వం కేవలం సమన్వయకర్తగా ఉంటూ ప్రజలు, ప్రైవేట్ సంస్థలను ఈ యజ్ఞంలో భాగస్వాములను చేస్తోందని ఆయన వివరించారు. గడిచిన ఏడాది కాలంలో కాకినాడ రూరల్ పరిధిలో సుమారు 12,348 'బంగారు కుటుంబాలను' అధికారులు గుర్తించగా, వారికి అండగా నిలిచేందుకు 2,788 మంది మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఇప్పటికే 7,518 కుటుంబాలను దాతలు దత్తత తీసుకుని వారి ఉన్నతికి తోడ్పాటును అందిస్తున్నారు. ఈ క్రమంలో కార్పొరేట్ సంస్థలు, ఫౌండేషన్లు విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా ప్రముఖ మార్గదర్శి ప్రవీణ్ చక్రవర్తి రూ. 20 లక్షల వ్యయంతో 400 మంది గర్భిణీలకు పోషకాహార కిట్లు అందించడమే కాకుండా, 6,000 మందికి పైగా విద్యార్థులకు ఉచిత విద్య, భోజన సౌకర్యాలు కల్పిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సుమారు రూ. 3.67 కోట్ల సి.ఎస్.ఆర్ నిధులతో వాకలపూడిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం, పార్కుల అభివృద్ధి, అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ పనులు చేపట్టింది. అలాగే జెమిని ఎడిబుల్ ఆయిల్ కంపెనీ రూ. 1.54 కోట్లతో సి.సి. డ్రైన్లు, తాగునీటి ఫిల్టర్ బెడ్ల ఏర్పాటుకు సహకరించింది. తదేకం, పంతం ఫౌండేషన్లు వికలాంగులకు ట్రైసైకిళ్లు, కృత్రిమ అవయవాల పంపిణీ, పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు, మత్స్యకార యువతకు ఉపాధి శిక్షణ వంటి సేవా కార్యక్రమాలతో అండగా నిలిచాయి. యూనివర్సల్ బయోటెక్, ట్రైకీ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు కూడా సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యాయి. ఈ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన డా. దివ్య సునీతా రాజ్ బుర్ర, సంజయ్ పి విశ్వస్ రావు వంటి మార్గదర్శులను సత్కరించారు. అందరూ కలిసికట్టుగా సాగిస్తున్న ఈ ప్రయాణం పేదరికం లేని స్వర్ణాంధ్ర నిర్మాణానికి గట్టి పునాది వేస్తోందని ఎమ్మెల్యే నానాజీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఎస్ మల్లిబాబు, మాజీ ఎమ్మెల్యే దంపతులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, కాకినాడ రూరల్ కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు కూటమి నాయకులు రంభాల వెంకటేశ్వరరావు, శిరంగి శ్రీనివాస్, ముద్రగడ్డ రమేష్, బండారు మురళి, దూడల నారాయుడు, పాండ్రంకి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ చక్రవర్తికి గౌరవ పురస్కారం అందజేసిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** సేవ మూర్తి సైలోమ్ బ్లైండ్ సెంటర్ ఎస్బిసి సంస్థ అధినేత ఎస్ ప్రవీణ్ చక్రవర్తికి పిఫోర్ స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గౌరవ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ మండలం కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన ఆయన చేతుల మీదుగా గౌరవ పురస్కరణ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ బంగారు కుటుంబాల కోసం మార్గదర్శకంగా కుటుంబాలను దత్త తీసుకుని అభివృద్ధి చేయడంలో భాగస్వామ్యం అయినందుకు ప్రవీణ్ చక్రవర్తికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రవీణ్ చక్రవర్తి మాట్లాడుతూ పేద మరియు అవసరమైన పిల్లలకు విద్య నివాసం ఆహారం అందించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకొస్తుంది అదే విధంగా గర్భిణీ స్త్రీలు మరియు హెచ్ఐవి ప్రభావిత పిల్లలకు పోషకాహార కిట్లు వృత్తి శిక్షణ కార్యక్రమాలు మరియు మానవతా సహాయం ఇటువంటి కార్యక్రమాలను ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే తమ సేవలను మరింత విస్తరించి ఎందుకు ప్రయాణం ఇస్తుందని భవిష్యత్తులో కూడా సమాజానికి మరింత సేవ చేయడానికి ముందు ఉంటారని ప్రవీణ్ చక్రవర్తి తెలియజేశారు. నాకు గౌరవ పురస్కారం అందజేసిన ఎమ్మెల్యే కి నాకు సహరించిన వారందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన జనసేన సీనియర్ నాయకులు పాండ్రంకి రాజు మరియు పి.ఫోర్ సిబ్బంది సురేష్, విహారిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### అమృత్ 2.0తో కాకినాడ జిల్లాకు

# శాశ్వత తాగునీటి పరిష్కారం

### ఏలేరు రిజర్వాయర్ కేంద్రంగా భారీ ప్రాజెక్టులు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం కాకినాడ జిల్లా పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజు సూచనల మేరకు అమృత్ 2.0 పథకం ద్వారా భారీ నీటి సరఫరా ప్రాజెక్టులు చేపట్టేందుకు సిద్ధమైంది. ఈప్రాజెక్ట్‌లో భాగంగా ఏలేరు రిజర్వాయర్‌ను ప్రధాన నీటి వనరుగా ఎంపిక చేసి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం మున్సిపాలిటీలకు రక్షిత మంచినీటి సరఫరా అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయబడ్డాయి. ఈ ప్రతిపాదనలకు ఇప్పటికే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. అలాగే, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబి) నిధుల ద్వారా గొల్లప్రోలు మరియు ఏలేశ్వరం నగర పంచాయతీలలో కూడా తాగునీటి ప్రాజెక్టులు అమలు చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ కింద ఏలేరు రిజర్వాయర్ నుంచి నీటిని శుద్ధి చేసి, ప్రతి ఇంటికి కులాయి ద్వారా నేరుగా సరఫరా చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల అమలులో భాగంగా అధికారులు స్థల పరిశీలన నిర్వహించారు. 13 మీటర్ల వ్యాసంతో ఇంటేక్ వెల్ నిర్మాణం, రోజుకు 32 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. రత్నాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.వి.ఎస్. శేషగిరి రావు, జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ టీ. బ్రహ్మతేజ పి సూర్య ప్రకాష్ రావు. బోదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, సామంతుల గోపాలకృష్ణ, జొన్నాడ వీరబాబు, పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం ప్రభావం భారత దేశంపై కూడా పడింది. దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడింది. ఈ ప్రభావం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలపై తీవ్రంగా పడింది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వంట వినియోగపు గ్యాస్ కొరత ప్రభావంతో అంగన్‌వాడీ కేంద్రాలకు ఇబ్బందులు తలెత్తడంతో వంట ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు, గ్యాస్ కొరత సమస్యను అధిగమించడానికి, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం 55,746 అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌ల (విద్యుత్తు పొయ్యిల)ను పంపిణీ చేయాలని నిర్ణయించింది. సానుకూల స్పందన రావడంతో ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్ కింద తొలి విడతలో 11,400 కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు, వంట పాత్రల కిట్‌లను పంపిణీ చేశారు. రెండో విడతలో మిగిలిన 44,346 కేంద్రాలకు స్టవ్‌లను సరఫరా చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. వీటిని మే 2026 నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకానికి సుమారు రూ. 62 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక్కో అంగన్వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్‌తో పాటు దానికి సరిపడే వంట పాత్రలను కలిపి దాదాపు రూ.7 వేల విలువైన సరంజామాను అందజేస్తారు. మే నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు ఈ పరికరాలు అందేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనివల్ల గ్యాస్ ఆదా అవ్వడమే కాకుండా, వంట సమయం ఆదా అవుతుంది. దాంతోపాటు పర్యావరణ హితంగా, సురక్షితంగా భోజన సదుపాయం కల్పించడానికి వీలవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇండక్షన్ స్టవ్‌ల వాడకం వల్ల ఏటా సుమారు రూ.24-25 కోట్ల గ్యాస్ ఖర్చు ఆదా అవుతుందని, అలాగే కార్బన్ ఉద్గారాలు తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ పథకం ద్వారా అంగన్‌వాడీల్లో చిన్నారులు మరియు గర్భిణీలకు అందించే పోషకాహార తయారీ మరింత సులభతరం కానుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఈ పంపిణీని చేపడుతోంది.

# ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మజ్జిగ పంపిణీ




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు, సిహెచ్సి చైర్మన్,మండల ఆర్యవైశ్యుల అధ్యక్షుడు వాగు రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం రోగులకు మజ్జిగ పంపిణీ చేశారు.ముందుగా చైర్మన్ రాజేష్ రోగులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా రాజేష్ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో పట్టణ యువ నాయకులు బోదిరెడ్డి గోపి,ముది నారాయణస్వామి సూచనల మేరకు ప్రతి సోమవారం హాస్పటల్లో మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ వారం కాపుగంటి వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థంగా కుమారుడు కాపుగంటి మోహన్ కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని అలాగే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి హాస్పిటల్ అభివృద్ధికి మరింత కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శిగొల్లపూడి త్రిమూర్తులు,పాబోలు వినోద్, కాపుగంటి సంధ్య, సాయికుమార్, సాయి తేజ, చలంచర్ల నాగేశ్వరరావు, ఊర నానాజీ, దేవకి హరికృష్ణ, స్కూల్ చైర్మన్ శ్రీను, వాగు బద్రిష్, పులపర్తి శ్రీను, ఆస్పత్రి వైద్యులు సుప్రియ, శిరీష, సిబ్బంది ప్రమీల, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్షిప్ పీ-4 నియోజవర్గ స్థాయి సమావేశం



**ఏలేశ్వరం, విశ్వం వాయస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పి4 సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయం వద్ద నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఏ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో పేదరికం నిర్మూలనే లక్ష్యంగా పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్ పి 4 ద్వారా వాళ్ళ కుటుంబాలకు చేయూత ఇస్తున్నామని ఎమ్మెల్యే సత్యప్రభ తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా 11,420 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ఆయా కుటుంబాలకి1858 మార్గదర్శకాలుగా ఉన్నారని తెలిపారు. ఈ మొదటి సంవత్సరంలో 6535 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని వారి పేదరిక నిర్మూలన దిశగా పనిచేస్తున్నామని ఆమె అన్నారు. సామాజిక దృక్పథంతో పేదరిక నిర్మూలన తదితర అంశాలపై పనిచేస్తున్న ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, తదితరులను ఎమ్మెల్యే సత్యప్రభ స్థానిక నాయకులు నియోజకవర్గం సమక్షంలో ప్రత్యేక సన్మానం చేపట్టారు. కుటుంబాలు బాగుంటే గ్రామాలు బాగుంటాయని గ్రామాలు అభివృద్ధి చెందితే నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, జ్యోతుల పెదబాబు,కూటమి నాయకులు పెంటకోట మోహన్,బొదిరెడ్డి గోపి, అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, దనేకుల భద్రరావు, సూతి బూరయ్య, బ్యాంకు రాజు, అరక రాజు, మామిడి లలిత, వాగు రాజేష్, బస్వా ప్రసాద్, జిగటాపు సూరిబాబు, పలివెల శ్రీనివాస్, సిరిపురం శివ, పెంటకోట శ్రీధర్, నూకతాటి ఈశ్వరుడు, వనుం మంగ, పెంద్ర శ్రీను, ఎండగుడి నాగబాబు, రాయుడు చిన్న, శంఖాన్ని బాబ్జి, గంగిరెడ్ల మణికంఠ, ఏలేశ్వరం ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడి మండలాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గుదురులో అందుబాటులోకి వచ్చిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్


### ప్రారంభించిన కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం





**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాజులూరు మండలం దుగ్గుదూరు గ్రామంలో రూ.50 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో ఏర్పాటు చేసిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌ను సోమవారం కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హెల్త్ యూనిట్ ద్వారా కాజులూరు, గంగవరం మండలాల్లోని గ్రామీణ ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధుల పరీక్షలు సహా అన్ని రకాల వైద్య పరీక్షలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అతి దగ్గరగా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సత్యం సూచించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ కె.వి సుబ్బరాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై సుప్రియ, డాక్టర్ జి స్వాతి, జేఈ శంకర్, టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బంది, కూటమి నాయకులు మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ (పెద్ద), కురుపూడి కొండ, జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, కొప్పిశెట్టి స్వామి నాయుడు, డి.సి లకాని కృష్ణ చైతన్య, గ్రామ సర్పంచ్ పోతు వెంకటలక్ష్మి జ్యోతి కుమార్, రంపల రాజు, రెడ్డి శేషారావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడి బస్సును ఢీ కొట్టిన టిప్పర్ లారీ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేటు కళాశాల బస్సును టిప్పర్ లారీ ఢీకొట్టింది. శంఖవరం - రౌతులపూడి మార్గంలో ఎదురుగా వస్తున్న బస్సును టిప్పర్ లారీ ప్రమాదవశాత్తూ ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు శంఖవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

### ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై

# గొల్లపాలెం ఎస్సై ఆకస్మిక తనిఖీలు

### రికార్డుల పరిశీలన



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాజులూరు మండలం గొల్లపాలెం పోలీస్ స్టేషన్ సమీపంలో సోమవారం సాయంత్రం ప్రవేట్ టావెల్స్ బస్సుల్లో గొల్లపాలెం ఎస్ ఐ మొహన్ కుమార్ ఆధ్వర్యం లో ప్రత్యేక తనిఖీ నిర్వహించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. డ్రైవర్ లను పరిమితికి మించి వేగంగా వెళ్ళరాదని చెపుతూ రాత్రి పూట డ్రైవింగ్ చేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మోహన్ కుమార్ తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా కలెక్టర్‌గా టి.నిశాంతికి పదోన్నతి

### నిశాంతికి ఘన సత్కారం చేసిన ఎమ్మెల్యే ఆనందరావు



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సమర్థవంతమైన సేవలు అందించిన టి. నిశాంతి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా పలువురు ప్రముఖులు ఆమెను కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శాసనసభ్యుడు అయితాబత్తుల ఆనందరావు నేడు జాయింట్ కలెక్టర్‌ను స్వయంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కోనసీమ జిల్లా అభివృద్ధిలో ఆమె చూపిన చొరవను ఈ సందర్భంగా కొనియాడారు. కొత్తగా బాధ్యతలు చేపట్టబోతున్న అల్లూరి సీతారామరాజు జిల్లాలో కూడా ఆమె తనదైన ముద్ర వేయాలని, ఆ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి, ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు రత్నాకరణ్ కలిసి టి. నిశాంతిని అభినందించారు. స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొని ఆమెకు వీడ్కోలు పలికారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా బొక్కా రాజు ఎన్నిక



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాజులూరు మండలం ఆర్యవటం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొక్కా రాజు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపి డబ్ల్యు జె ఎఫ్) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు ఆదివారం అమలాపురం కిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన కోనసీమ మహాసభ సమావేశంలో రాజుని ఎన్నుకున్నారు. సేవా భావం, నాయకత్వ లక్షణాలు, జర్నలిస్టుల పట్ల ఉన్న నిబద్ధత కలిగిన రాజు గత కొన్నేళ్లుగా జర్నలిజం రంగంలో చురుకుగా పాల్గొంటూ, స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఏపిడబ్ల్యూజేఎఫ్ వంటి ప్రతిష్టాత్మక సంఘంలో సహాయ కార్యదర్శిగా చురుగ్గా పాల్గొనే అవకాశం రావడం అదృష్టం గా భావిస్తున్నానని రాజు పేర్కొన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి గా ఎన్నికైన రాజుని పలువురు సీనియర్ జర్నలిస్ట్ కాజులూరు మండలం జర్నలిస్ట్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు చందాల బాబి, గౌరవ అధ్యక్షుడు తాడి వీర వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు. కార్యదర్శి చెల్లుబోయిన రాంబాబు, కోశాధికారి వరదా వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు పాలిక వీరబాబు, తుమ్మలపల్లి సత్తిబాబు జాయింట్ సెక్రెటరీ బుజ్జిరెడ్డి, కాదా గణేష్ కుమార్, గొల్లపల్లి గురు బాబు అంజి బాబు నాగేంద్ర కుమార్ ఓంకార్ త్రిమూర్తులు, ప్రత్యూష, అంజి తదితరులు అభినందించారు.



# ఉమ్మడి జిల్లాల్లో విశ్వబ్రాహ్మణులందరిది ఒకే సంఘం, నాయకత్వం

**విశ్వబ్రాహ్మణసంఘం రాష్ట్ర ప్రముఖుడు, టిడిపి సీనియర్ నాయకుడు నక్కా చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం**
**మూడు జిల్లాలవారితో కలిపి 30 మందితో స్టీరింగ్ కమిటీ, చైర్మన్‌గా నక్కా చిట్టిబాబు ఎన్నిక**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయ కత్వాలు మూడు, నాలుగు ఉన్నప్పటికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మాత్రం విశ్వబ్రాహ్మణులు అందరూ ఒకటే సంఘం, ఒకే నాయకత్వం కింద పని చేయాలని రాజమహేంద్రవరంలో ఆది వారం రాత్రి నిర్వహించిన విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో నిర్ణయించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రముఖుడు, టిడిపి సీనియర్ నాయకుడు నక్కా చిట్టిబాబు అధ్యక్షతన స్థానిక ఆనం రోటరీహాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని విశ్వబ్రాహ్మణసంఘం నాయకులు, స్వర్ణకార సంఘం నాయకులు హజరయ్యారు. వీరందరూ ముక్తకంఠంతో ఒకటే సంఘంగా ఉంటామని, ఒకే నాయకత్వంలో పనిచేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణసంఘం నాయకత్వంపేరుతో ముగ్గురు, నలుగురు పనిచేస్తున్నప్పటికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోకి వచ్చేసరికి రాష్ట్రంలోని గ్రూప్‌లతో సంబంధం లేకుండా ఒకటే సంఘంగా పనిచేస్తామని వారికి స్పష్టం చేయాలని మూడు జిల్లాలకు చెందిన నాయకులు తమ అభిప్రాయాలను తెలియచేశారు. మూడు జిల్లాల పరిధిలో ఒకో జిల్లా నుండి పదిమంది చొప్పున ఎంపిక చేసి 30 మందితో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ స్టీరింగ్ కమిటీకి చైర్మన్‌గా నక్కా చిట్టిబాబును ఎన్నిక చేశారు. కాకినాడ, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధిలో కూడా సమావేశాలు ఏర్పాటు చేసి అక్కడ ఉన్న సమస్యలపై చర్చించాలని నిర్ణయించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రముఖుడు నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విశ్వ బ్రాహ్మణుల జనాభాకు రాష్ట్ర విభజన తర్వాత విశ్వబ్రాహ్మణుల జనాభాకు పోలిక లేకుండా ఉందని తెలిపారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో విశ్వబ్రాహ్మణులు 20 లక్షల మంది ఉంటారని చెబుతున్నారని, జనాభా లెక్కల నమోదులో పంచ వృత్తులలో ఉన్న విశ్వబ్రాహ్మణులను విడదీసి చూపటం వల్ల సంఖ్యాపరంగా తక్కువగా చూపిస్తున్నారని తెలిపారు. పంచ వృత్తులలో కొనసాగుతున్న కమ్మరి, వండ్రంగి, కంచర, స్వర్ణకార, శిల్పులు అందరూ విశ్వబ్రాహ్మణులుగానే పరిగణించాలని తెలిపారు. పంచవ వృత్తులలో కొనసాగుతున్న వారందరూ విశ్వబ్రాహ్మణులుగానే నమోదు చేయించుకోవా లని, దీని ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే ఫలసాయాలు పొందకలుగుతామన్నారు. ఉపకు లాలు అన్ని కలిసికట్టుగా ఉంటేనే సమస్యలు పరిష్కారంతో పాటు డిమాండ్‌లను సాధించుకోగలు గుతామన్నారు. కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులలో 50 సంవత్సరాలు దాటితే వారికి ఫించన్ సదుపాయం కల్పించారని తెలిపారు. పంచవృత్తులలో కొనసాగుతున్న విశ్వ బ్రాహ్మణులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని, 50 సంవత్సరాలు దాటిన వారికి ఫించన్ కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ సంఘంలో నాయకులుగా ఉన్న వారు మూడు,నాలుగు కుంపట్లు పెట్టుకుని జిల్లాల్లో విశ్వబ్రాహ్మణులలో చీలికలు తీసుకురావటం వల్ల అసలే జనాభాపరంగా తక్కువగా చూపిస్తున్న విశ్వబ్రాహ్మణులు మరింత చులకన అవుతున్నారని ఆవేదన చెందారు. పదవుల కోసం, స్వార్ధ ప్రయోజనాల కోసం విశ్వబ్రాహ్మణులలో చిచ్చుపెట్టడం సరైన విధానం కాదన్నారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణసంఘం ఎన్నికలు ఏప్రిల్‌లో జరుగుతాయని, ఎవరు పోటీ చేసినప్పటికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మాత్రం గ్రూప్‌లుగా విడిపోవద్దని, అందరూ ఒకటే సంఘంగా ఉంటామని చెప్పాలని, అవసరమైతే ఎన్నికలకు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. రాష్ట్ర నాయకులపై ఇష్టం ఉన్నవారు ఆయా నాయకులకు మద్దతుగా ప్రచారం ఇతర జిల్లాల్లో చేసుకోవాలని ఆయన తెలియచేశారు. ప్రతి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకువెళ్లాలని, ఆయన తప్పకుండా పరిష్కరిస్తారని నక్కా చిట్టిబాబు తెలిపారు. రాజకీయంగా ఎవరు ఏ పార్టీలో ఉన్నప్పటికి ఎవరికి వారు ప్రజాసమస్యలపై పనిచేస్తూ ఎదగాలని ఆయన ఆకాక్షించారు. కలిసికట్టుగా లేకపోతే ఆర్ధికంగా, రాజకీయంగా, సామాజికంగా నష్టపోతామనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలం న్నారు. కొత్తగా ఏర్పాటు చేసే కమిటీలలో యువకులను ప్రోత్సహించాలని, వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. శెట్టిబలిజ సంఘం నాయకుల కోరిక మేరకు శెట్టిబలిజ సామాజికవర్గం పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని, సామాజికవర్గం పరంగా ఐక్యతతో ఉంటూ ప్రభుత్వం దృష్టికి సమస్యలు, కోరికలు, డిమాండ్‌లు తీసుకువెళితే నెరవేర్చుకోగలుగుతామన్నారు. కాకినాడ, తూర్పు గోదావరి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుండి వచ్చిన నాయకులు మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణసంఘంలో సీనియర్ నాయకుడిగా ఉన్న నక్కా చిట్టిబాబు నాయకత్వంలో పనిచేస్తామని, ఆయన ముందుండి నడిపించాలని కోరారు. రాష్ట్ర నాయకత్వం ఎలా ఉన్నప్పటికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వరకు వచ్చేసరికి అందరిది ఒకటే సంఘం, ఒకే నాయకత్వంగా పనిచేస్తామని తెలియచే శారు. ప్రముఖ న్యాయవాది రామోజు ఆచారి,గుంటముక్కల రాజు, అనుపోజి వెంకటరమణ, పాలవలస బాబ్జి, ర్యాలి రాజశేఖర్, సన్నయ్యదాస్, వీరమల్లు శ్రీనివాస్(సందీప్), ఆవుపాటి వేణుగోపాల్, మేడా పాపాచారి, దార్ల ప్రసాద్, రాజశేఖర్, పెంటపాటి వీరబాబు, ఆవుపాటి దుర్గాప్రసాద్, ఒంగోలు పద్మరాజు, అత్తిలి వీరబ్రహ్మం, సింహాద్రి నాగరాజు, లక్కోజు వీరభద్రరావు, కొచ్చెర్ల కోటేశ్వరరావు, ఉమాశంకర్, మండపేట ప్రసాద్, నలమాటి రమణ, భీమశంకర్, లంకా శ్రీనివాస్, మందా సత్తిబాబు, నలమాటి నాగబాబు, తాళాబత్తుల సాయి, వేముల అర్జున్‌రావు, , ముక్కామల మణిబాబు, స్వామి, పోలమూరి సతీష్, గండేబత్తుల శివ, కోటిపల్లి కృష్ణ, మొల్లేటి సత్తిబాబు, అనుపోజు సాంబమూర్తి, ముదపాక రమణ, పొన్నాడ రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి

**-వేణుగోపాల స్వామి ఆలయంలో కాంగ్రెస్ శ్రేణుల పూజలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు, యూపీఏ మాజీ చైర్ పర్సన్ సోనియా గాంధీ సంపూర్ణ ఆరోగ్యంతో మళ్ళీ తిరిగి కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆ పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ఆమె సంపూర్ణ ఆరోగ్యానికై రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి గట్టున ఉన్న క్షేత్రపాలక వేణుగోపాల స్వామి ఆలయంలో సోమవారం పూజలు నిర్వహించారు. ఆమెకు సంపూర్ణ ఆయురారోగ్యాలు దయచేయాలని, ఆమె త్వరగా కోలుకుని మళ్లీ పార్టీని ముందుకు నడిపించేందుకు శక్తిని అందించాలని కోరుతూ ఈ పూజలు జరిగాయి. ఈ సందర్భంగా బాలేపల్లి మురళీధర్ తో పాటు కాంగ్రెస్ రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ టికే విశ్వేశ్వరరెడ్డి, పిసిసి కార్యదర్శి బెజవాడ రంగారావు మీడియాతో మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన గాంధీ కుటుంబం నుంచి వచ్చిన సోనియా గాంధీ త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం అస్వస్థతతో సర్ గంగారాం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని తెలిపారు. కాంగ్రెస్ లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అక్కడే ఉండి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని వివరించారు. రెండు సార్లు ప్రధానమంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యజించి దేశం కోసం త్యాగం చేసిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని అన్నారు. ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఎంతో బలంగా పనిచేస్తుందని తెలిపారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆలయాలతో పాటు మసీదులు, చర్చిల్లో కూడా ప్రార్థనలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆ క్షేత్రపాలక వేణుగోపాలస్వామి ఆమెకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ఇవ్వాలని వేడుకున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవత సుధాకర్, కిషోర్ కుమార్ జైన్, మేడవరపు భద్రం దొర, డాక్టర్ యాళ్ల వీరభద్రరావు, నిల్లా వీర్రాజు, బర్రె సుబ్రహ్మణ్యం, తాడాల కొండరాజు, జెటి రామారావు, చిన్నం మురళీకృష్ణ, తాడి సూరిబాబు, పెచ్చెట్టి ధరణి పతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న కార్పొరేషన్ అధికారులు

- అధికారులు తీరు ప్రజాస్వామ్యనికి, రాజ్యాంగానికి,ప్రాథమిక హక్కులకు విరుద్ధం
- అక్రమంగా నిర్మించిన గౌతమి బజారు బిల్డింగ్‌ను కూల్చివేయాలని హైకోర్టు ఆదేశం
- తాను లంచం తీసుకున్నట్టు స్థానిక ఎమ్మెల్యే నిరూపించాలని సవాల్
- హైకోర్టు ఆదేశాలు పాటించాలని పిజిఆర్ఎస్‌లో మాజీ ఎంపీ మార్గాని భరత్ వినతి పత్రం అందజేత



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ప్రజలకు ప్రమాదకరంగా అక్రమ భవన నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని,అక్రమ నిర్మాణాలతో ఇవీఎం ఎమ్మెల్యే పండగ చేసుకుంటున్నారని, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ముడుపుల మత్తులో తేలుతున్నారని వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ విమర్శించారు. దేవి చౌక్ సమీపంలో పశువుల ఆసుపత్రి ఎదుట గౌతమి బజారు బిల్డింగ్ జి ప్లస్ ఫోర్ లో నిబంధనలను అతిక్రమించి అక్రమంగా నిర్మించారని, ఈ భవనాన్ని కూల్చివేయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు పరచాలని కార్పొరేషన్ సిటీ ప్లానర్ జీవీ వి ఎస్ మూర్తిని కోరారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్‌లో ఈ మేరకు వైసీపీ పార్టీ శ్రేణులతో కలిసి భరత్ ఆయనకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్లాను ప్రకారం భవన నిర్మాణం జరగలేదని, సెట్ బ్యాక్ లేవని, పార్కింగ్ లేదని, భవిష్యత్తులో ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని, నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారని సి పి ను ప్రశ్నించారు. భరత్ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం చెప్పలేక తప్పించుకునే దోరణిలో సిపీ మాట్లాడుతూ, బిపిఎస్ పథకం అమల్లో ఉందని, ఆదేశాలు హైకోర్టు ఆదేశాల్లో పేర్లు మారాయని, గ్రౌండ్ ఫ్లోర్ లో షాపులు షాపులు మూసివేసామని పొంతన లేని సమాధానాలు చెప్పడంతో తాము హైకోర్టులోనే తేల్చుకుంటామని ఆయనకు వినతి పత్రం అందజేసారు. కార్యాలయం బయట మీడియాతో మాట్లాడుతూ, నగరంలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలను జరిగితే ఇవి ఎం ఎమ్మెల్యేకు పండుగేనని, వెంటనే అతని అనుచరులు రాబందుల్లాగా వాలిపోయి లక్షల రూపాయలు ముడుపులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నిర్మాణం సైజును బట్టి ఐదు లక్షల నుంచి 50 లక్షల వరకు ముడుపులు వసూళ్ళు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను నియంత్రించాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ముడుపులు మత్తులో పడి ఆక్రమణదారులను ప్రోత్సహిస్తున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని భరత్ విమర్శించారు. నగరంలో వందలాది అక్రమ భవన నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని జరుగుతున్నాయని నీటి వైపు కనీసం కన్నెత్తి చూసిన ప్రజా ప్రతినిధులు గాని , అధికారులు గానీ లేరన్నారు.నిత్యం రాకపోకలు సాగించే కమిషనర్ తో సహా అధికారులకు ఈ అక్రమ బిల్డింగ్ కనిపించలేదా అని ప్రశ్నించారు.ఈ బిల్డింగ్ జి ప్లస్ ఫోర్ లో , ఎటువంటి సెట్బాక్ లు లేవని, భవిష్యత్తులో ఏవైనా ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్డింగ్ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకో వాలని మహమ్మద్ ఉస్మాన్ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. కార్పొరేషన్ అధికారులు విచారణ జరిపి నిర్మాణం అక్రమమని నిర్ధారణ చేసినట్లయితే చర్యలు తీసుకోవచ్చని ఆదేశించినట్లు భరత్ తెలిపారు. ఎమ్మెల్యే తండ్రి, మాజీ ఎమ్మెల్సీ దళితుల్ని కించపర్చిన కేసులో ఆదిరెడ్డి అప్పారావుపై పోలీస్ కేసు నమోదు చేస్తే బాధితులకు ప్రాథమిక హక్కుగా ఇవ్వవలసిన రసీదును ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరాకరించడం రాష్ట్రంలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. క్రెడిట్ చోరీ చేయడంలో దేశంలో చంద్రబాబును మించిన వారు లేరని, రాష్ట్రంలో ప్రస్తుతం వచ్చిన పోర్టులు, పరిశ్రమలు గత జగన్ హయాంలో వచ్చినవేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. భరత్ వెంట పార్టీ శ్రేణులు మహిళలు తదితరులు ఉన్నారు.

# సీఎస్సీ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు : కంటే

**వచ్చే ఏడాది రైతులకు మూడు కోట్ల రుణాలు**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** బూరుగుపూడి సొసైటీలో సిఎస్సి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని సొసైటీ అధ్యక్షులు కంటే నాగ కేశవరావు తెలిపారు. సోమవారం దోసకాయలపల్లి సొసైటీ ఆవరణలో అధ్యక్షులు కంటే ఆధ్వర్యంలో సొసైటీ సర్వజన మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కంటే మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి త్వరలో సిఎస్సి ని ప్రారంభిస్తామన్నారు. గ్రామంలో ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడానికి ఎన్టీఆర్ సృజన అందుబాటులోకి తెస్తున్నామన్నారు. సొసైటీకి సోలార్ విద్యుత్తుతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు తమ బాకీలను సకాలంలో చెల్లిస్తే, అందరం సొసైటీని నష్టాలనుండి గట్టెక్కించి లాభాల బాటలో నడిపిద్దామన్నారు. సీఈవో సుదర్శన్ మాట్లాడుతూ ప్రస్తుతం సొసైటీ టర్న్ ఓవర్18.50 కోట్లు ఉందన్నారు. రైతుల నుంచి సుమారు రెండు కోట్ల రూపాయలు రికవరీ చేయవలసి ఉందని, రైతులు రుణాలు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ ఏడాది ఎరువుల ద్వారా సుమారు రెండు లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సుమారు మూడు కోట్ల రూపాయలు రుణాలు ఇవ్వడానికి ప్రతిపాదనలు తయారు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీసభ్యులు యర్రంశెట్టి సూర్యనారాయణ, బాలిన వెంకటేశ్వరరావు, రైతులు పోలేపల్లి రామారావు, మేక వెంకటరమణ, వీర్రాజు, పలువు రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం : నటరాజన్



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ సబ్ స్టేషన్ పరిధిలో గల 33/11కేవీ కోరుకొండ ఎంహెచ్‌వో ఫీడర్, 11కెవి నరసింహస్వామి ఫీడర్, 33కెవి కొత్త లైన్ నిమిత్తం మంగళవారం ఈ కింద గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు రాజమహేంద్రవరం రూరల్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజన్ ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కోరుకొండ, ఫిలింనగర్, పశ్చిమ గోనగూడెం, జంబుపట్నం,కాపవరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

# ఆశ్రమ ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేయాలి

**- పోలవరం నిర్వాసితులకు శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలి**
**- ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చిన ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు**



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, రంపచోడవరం జిల్లా ప్రధాన కేంద్రమైన క్యాంపు కార్యాలయం నందు ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డికి దేవీపట్నం మండలం, శరభవరం ఏపీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు) నందు ఎనిమిదో తరగతి, డి.ఎన్.పాలెం ఏపీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కో ఎడ్యుకేషన్ నందు ఎనిమిదో తరగతి మరియు మారేడుమిల్లి మండలం పరిధిలోని పుల్లంగి ఏపీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కో ఎడ్యుకేషన్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరం నుండి తొమ్మిదో తరగతి మరియు 10వ తరగతి ఉంటాదో లేదో అని రద్దు చేస్తారేమోనని భయాందోళనలో ఉన్నారన్నారు. ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ వారు తక్షణమే స్పందించి రద్దు చేసే ప్రక్రియను నిలుపుదల చేసి ఆశ్రమ ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేయాలని,మరియు పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా సర్వం కోల్పోయిన వారందరికీ శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించాలని వినతి పత్రాలు అందజేశామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు.ఈ పై సమస్యలపై ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ స్పందిస్తూ ఈ సమస్యల పరిష్కారం కోసం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, యలగాడ నాగేశ్వరరావు, నేసిక లక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరి : సీఐ పి.దొరరాజు



**కపిలేశ్వరపురం మండలం, విశ్వంవాయిస్ న్యూస్ :** ద్విచక్ర వాహనాలపై ప్రయాణాలు చేసినప్పుడు హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణకు అత్యంత ముఖ్యమని ఇది రోడ్డు ప్రమాదాల్లో తలకు జరిగే తీవ్రమైన గాయాల నుండి రక్షణగా ఉంటుందని , హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన నియమం మాత్రమే కాదని సురక్షితమైన ప్రయాణానికి ఒక రక్షణ కవచం లాంటిదని మండపేట రూరల్ సిఐ పీ దొరరాజు అన్నారు . కపిలేశ్వరపురంలో హెల్మెట్ వినియోగం, రోడ్డు భద్రత, సైబర్ నేరల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ దొరరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంగర ఇన్‌చార్జ్ ఎస్ఐ ఎం శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఏఎస్ఐ సత్యనారాయణతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ దొర రాజు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వ్యక్తిగత భద్రతకే కాకుండా సామాజిక బాధ్యత కూడా అని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ మోసాలను నివారించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. వాహన దారులందరికీ రికార్డులు సక్రమంగా ఉండాలన్నారు. ప్రతి వాహనదారుడు వాహనానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు.

# ఇంటి పన్ను చెల్లించకపోతే ఇళ్ళ వద్దే ఫ్లెక్సీలు ఏర్పాటు

**పంచాయతీ కుళాయిలు తొలగిస్తాం : ఈవోపీఆర్డి ప్రతాప్**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలంలోని ప్రజలు ఇంటి పన్ను కుళాయి పన్ను చెల్లించకపోతే కమిషనర్ ఆదేశాల మేరకు ఇళ్ల వద్దే ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని మండల పంచాయతీ విస్తరణ అధికారి ప్రతాప్ అన్నారు. సోమవారం ఆయన విశ్వం వాయస్ న్యూస్ విలేకరితో మాట్లాడుతూ కోరుకొండ మండలంలో సుమారు 19, 586 అసెస్మెంట్స్ ఉన్నాయని, 17,116 మంది అతి కష్టం మీద పన్నులు చెల్లించారన్నారు. మండలంలో ఇంకా 2,470 అసెస్మెంట్ లుకు సుమారు 52లక్షల 22వేల రూపాయలు మొండి బకాయిలు వసూళ్లు కావలసి ఉందన్నారు. సచివాలయం సిబ్బంది అనునిత్యం వారి ఇళ్ళకు వెళుతున్న నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి 31తో ఆర్థిక సంవత్సరం పూర్తి అవడంతో కమిషనర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో వ్యక్తుల పేర్లు, చెల్లించవలసిన బాకీలతో ఫ్లెక్స్ రూపంలో జాబితా తయారు చేసి బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఆయా ఇళ్లకు నీరు రాకుండా పంచాయతీ కొళాయిలు డమ్మీ చేస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకోక తప్పడం లేదన్నారు. చివరి రోజు కావడంతో ప్రజలు ఇంటి పన్ను చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలన్నారు.



కులవ్యవస్థపై సుప్రీంకోర్టు తీర్పుపై మందకృష్ణ మాదిగ కీలక వ్యాఖ్యలు..!

కులవ్యవస్థపై సుప్రీంకోర్టు తీర్పును ఖండిస్తున్నా.

క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు సరికాదు.

రద్దు చేయాల్సింది ఎస్సీ హోదాను కాదు.. దేశంలో కుల వ్యవస్థను రద్దు చేయాలి.

: మందకృష్ణ మాదిగ


విశ్వం వాయిస్ — తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
సువర్ణావకాశం
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు
వాహనాల అమ్మకం
ట్యూషన్ & & విద్య
ఉద్యోగ అవకాశాలు
సర్వీసు& రిపేర్లు
ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం

# చీరకట్టులో చూడముచ్చటగా.. ఈషా రెబ్బా



తెలుగు ముద్దుగుమ్మ ఈషా రెబ్బా ఎప్పటి నుంచో సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తుంది. వరుసగా సినిమాలు చేస్తున్నా హిట్స్ మాత్రం అందుకోలేకపోతోంది ఈ చిన్నది. హీరోయిన్ గా సినిమాలు చేస్తూనే సెకండ్ హీరోయిన్ గానూ నటిస్తూ మెప్పిస్తుంది. చిన్న చిన్న సినిమాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ వయ్యారికి ఇప్పటివరకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అలాగే పెద్ద స్టార్ హీరోల సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా కనిపించింది. ఒక్క హిట్ పడితే కెరీర్ టర్న్ అవుతుందని ఎదురుచూస్తుంది ఈ అందాల భామ. అంతకు ముందు ఆ తర్వాత సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆతర్వాత వరుసగా అమీ తుమీ, విస్మయం, బ్రాండ్ బాబు వంటి చిత్రాల్లో నటించింది. కానీ అనుకుంత గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఆ తర్వాత ఎన్టీఆర్ సినిమాలో నటించింది. ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత వీర రాఘవ మూవీలోనూ మెరిసింది. కానీ ఈ సినిమా హిట్ అయినప్పటికీ ఈషాకు అంతగా క్రేజ్ రాలేదు. ఆతర్వాత వెబ్ సిరీస్ ల్లోనూ నటించింది ఈ అందాల భామ. ఇక ఇటీవలే తరుణ్ భాస్కర్ తో కలిసి సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా ఆకట్టుకోలేకపోయింది. ఇక ఈ బ్యూటీ సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. చీరకట్టులో అదరగొట్టింది.

సినీ వాయిస్ CINEMA

నెలరోజుల లోపే..

## ఓటీటీలోకి రానున్న తెలుగు సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ..



ప్రతి శుక్రవారం ఓటీటీలో విడుదలయ్యే సినిమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పదుల సంఖ్యలో సినిమాలు విడుదలై అభిమానులను అలరిస్తున్నాయి. ఇక ఓటీటీల్లో సినిమాలు చూడటానికి ఆడియన్స్ ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. థియేటర్స్ లో కొత్త సినిమాలు రిలీజ్ అవుతున్నా.. ఓటీటీలోనూ సినిమాలు చూడటానికి ప్రేక్షకులు ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. రీసెంట్ డేస్‌లో వరుసగా సినిమాలు థియేటర్స్ లో సందడి చేస్తున్నాయి. చిన్న సినిమాలతో పాటు పెద్ద సినిమాలు కూడా థియేటర్స్‌లో మంచి విజయాలను అందుకుంటున్నాయి. ఓటీటీల్లోనూ సినిమాలు అదరగొడుతున్నాయి. థియేటర్స్‌లో విడుదలైన సినిమాలు ఓటీటీలోనూ విడుదలై మంచి క్రేజ్ సొంతం చేసుకుంటున్నాయి. అలాగే థియేటర్స్ లో ఫ్లాప్ అయిన సినిమాలు ఓటీటీలో మాత్రం మంచి విజయాలను అందుకుంటున్నాయి. కొన్ని సినిమాలు థియేటర్స్ లో రిలీజ్ అయిన నెల రోజులకు ఓటీటీల్లో విడుదలై ఆడియన్స్ కు డబుల్ ఎంటర్టైన్ అవుతున్నారు. ఇదిలా ఉంటే కొన్ని సినిమాలు థియేటర్స్ లో విడుదలైన కొన్ని రోజులకే ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నాయి. ఇటీవలే థియేటర్స్‌లో విడుదలైన ఓ సినిమా నెలరోజులలోపే ఓటీటీలోకి రానుంది. ఇంతకూ ఆ సినిమా ఎదో తెలుసా.? టాలీవుడ్ టాలెంటడ్ హీరో శ్రీవిష్ణు వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటున్నారు. ఇటీవలే రెండు సినిమాలతో ప్రేక్షకులను మెప్పించాడు శ్రీ విష్ణు. ఏడాదికి రెండు సినిమాలు రిలీజ్ చేస్తూ అలరిస్తున్నాడు శ్రీవిష్ణు. ఇటీవలే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. విష్ణు విన్యాసం, మృత్యుంజయ్ సినిమాలు రిలీజ్ చేశాడు శ్రీవిష్ణు. వీటిలో మృత్యుంజయ్ సినిమాకు మంచి క్రేజ్ వచ్చింది. మంచి టాక్ సొంతం చేసుకున్న మృత్యుంజయ్ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. మృత్యుంజయ్ సినిమా మార్చ్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన నెల రోజులకే ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేస్తుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ నెట్‌ఫ్లిక్స్ సంస్థ మృత్యుంజయ్ సినిమాకు సంబంధించిన క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించింది. ఈ సినిమా ఏప్రిల్ 3 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు తెలిపింది. సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. థియేటర్స్ లో మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలో ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి. ఈ సినిమాలో శ్రీవిష్ణు దినపత్రికలో అడ్వర్టైజ్‌మెంట్స్ తీసుకొచ్చే ఉద్యోగం చేస్తుంటాడు.. ఈ క్రమంలోనే వరుసగా హత్యలు చేస్తున్న ఓ హంతకుండు చుట్టూ ఈ సినిమా కథ నడుస్తుంది. ఈ సినిమాను ఓటీటీలో అస్సలు మిస్ అవ్వకండి.

# రాజస్థాన్ బౌలర్ల ధాటికి కుప్పకూలిన చెన్నై..

## శాంసన్ అట్టర్ ఫ్లాప్.. జడేజా సూపర్ హిట్..!

గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు సంజు శామ్సన్ నుంచి మెరుపు ఇన్నింగ్స్‌ను ఆశించారు. గాయం కారణంగా ధోనీ దూరం కావడంతో, సంజుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, నాంద్రే బర్గర్ వేసిన రెండో ఓవర్ చివరి బంతికి సంజు శామ్సన్ (6 పరుగులు, 7 బంతులు) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఐపీఎల్ మూడవ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు చెన్నై సూపర్ కింగ్స్‌ను 127 పరుగులకే ఆలౌట్ చేసింది. గౌహతిలోని బర్సపారా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్ఆర్ కెప్టెన్ రియాన్ పరాగ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. చెన్నై తరఫున జేమీ ఓవర్టన్ 43 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అరంగేట్రం చేసిన కార్తిక్ శర్మ 18 పరుగులు చేయగా, కీలక ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ 17 పరుగులు చేశాడు. ఇతర బ్యాట్స్‌మెన్ ఎవరూ 10 పరుగుల మార్కును చేరుకోలేకపోయారు. 17 ఏళ్ల తర్వాత రాజస్థాన్ తరఫున ఐపీఎల్‌లో ఆడుతున్న రవీంద్ర జడేజా రెండు వికెట్లు పడగొట్టాడు. జోఫ్రా ఆర్చర్, నంద్రే బర్గర్ కూడా చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. సందీప్ శర్మ, రవి బిష్ణోయ్, అరంగేట్రం చేసిన







బ్రిజేష్ శర్మ చెరో వికెట్ తీశారు. ఒక బ్యాట్స్‌మన్ రనౌట్ కూడా అయ్యాడు.

**కుప్పకూలిన చెన్నై బ్యాటింగ్..**

కేవలం సంజు మాత్రమే కాదు, రాజస్థాన్ బౌలర్ల ధాటికి చెన్నై టాప్ ఆర్డర్ మొత్తం కుదేలైంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కూడా జోఫ్రా ఆర్చర్ వేసిన ప్రమాదకర బంతికి 6 పరుగులకే అవుట్ అయ్యాడు. యువ ఆటగాడు ఆయుష్ మ్హాత్రే సున్నా పరుగులకే పెవిలియన్ చేరడంతో చెన్నై పీకల్లోతు కష్టాల్లో పడింది. పవర్‌ప్లే ముగిసే సమయానికి సీఎస్కే 41 పరుగులకే 4 కీలక వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత కూడా వికెట్లు పడడం ఆగలేదు. సర్ఫరాజ్, శివం దుబే, కార్తీక్ శర్మ నూర్ అహ్మద్ ఇలా వరుసగా వికెట్లు కోల్పోతూనే ఉంది. 12.5 ఓవర్లకే 8 వికెట్లు కోల్పోయింది. మొత్తంగా 19.4 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్టిన్ ఒక్కడే చెన్నై తరపున ధాటిగా ఆడాడు. ఓవర్టన్ 36 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 43 పరుగులు చేసి చివరి వికెట్ గా పెవిలియన్ చేరాడు.

**'లయబిలిటీ'గా మారతాడా?**

రాజస్థాన్ రాయల్స్ మాజీ కెప్టెన్ అయిన సంజు శామ్సన్, తన పాత జట్టుపైనే విఫలం కావడం విశేషం. రాజస్థాన్ కోచ్ రాహుల్ ద్రావిడ్ వైదొలిగిన తర్వాత సంజు కూడా జట్టు మారడం సంచలనం సృష్టించింది. కానీ ఇప్పుడు చెన్నైకి అతను భారంగా (ాఋఎఅశ్రీఊఎ) మారుతున్నాడని అభిమానులు విమర్శిస్తున్నారు. కష్టాల్లో ఉన్న జట్టును ఆదుకోవాల్సిన సమయంలో బాధ్యతారహితంగా వికెట్ పారేసుకోవడంపై విశ్లేషకులు సైతం పెదవి విరుస్తున్నారు.

**జట్లు:** చెన్నై సూపర్ కింగ్స్ : సంజు శాంసన్, రుతురాజ్ గైక్వాడ్(కెప్టెన్), ఆయుష్ మాత్రే, మాథ్యూ షార్ట్, శివమ్ దూబే, కార్తీక్ శర్మ(కీపర్), జామీ ఓవర్టన్, నూర్ అహ్మద్, మాట్ హెన్రీ, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్.

రాజస్థాన్ రాయల్స్ : యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్(కెప్టెన్), ధృవ్ జురెల్(కీపర్), షిమ్రాన్ హెట్మెయర్, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్, సందీప్ శర్మ, రవి బిష్ణోయ్, బ్రిజేష్ శర్మ.

# దంచికొట్టిన వైభవ్.. చెన్నైను చిత్తు చేసిన రాజస్థాన్..

ఐపీఎల్ మూడవ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఖాతా తెరిచింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఈ మ్యాచ్ లో ఆల్ రౌండర్ ఆటతో ఘన విజయం సాధించింది. చెన్నై అందించిన 127 పరుగుల టార్గెట్ ను ఈజీగా ఛేదించింది. గౌహతిలోని బర్సపారా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్ఆర్ కెప్టెన్ రియాన్ పరాగ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. చెన్నై తరపున జేమీ ఓవర్టన్ 43 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అరంగేట్రం చేసిన కార్తిక్ శర్మ 18 పరుగులు చేయగా, కీలక ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ 17 పరుగులు చేశాడు. ఇతర బ్యాట్స్‌మెన్ ఎవరూ 10 పరుగుల మార్కును చేరుకోలేకపోయారు. 17 ఏళ్ల తర్వాత రాజస్థాన్ తరపున ఐపీఎల్‌లో ఆడిన రవీంద్ర జడేజా 2 వికెట్లు పడగొట్టి అద్భుతంగా రీఎంట్రీ ఇచ్చాడు. జోఫ్రా ఆర్చర్, నంద్రే బర్గర్ కూడాతలో 2 వికెట్లు పడగొట్టారు. సందీప్ శర్మ, రవి బిష్ణోయ్, అరంగేట్రం చేసిన బ్రిజేష్ శర్మ చెరో వికెట్ తీశారు.

**ఛేజింగ్ లో వైభవ్ దూకుడు..**

వైభవ్ సూర్యవంశీ పవర్‌ప్లే చివరి ఓవర్‌లో తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అతను నూర్ అహ్మద్ బౌలింగ్‌లో వరుసగా రెండు సిక్సర్లు బాది, కేవలం 15 బంతుల్లోనే తన అర్ధశతకాన్ని పూర్తిచేశాడు. పవర్‌ప్లేలో వైభవ్ ఐదు సిక్సర్లు కొట్టాడు. 305 స్ట్రైక్ రేట్‌తో పరుగుల వరద పారించాడు వైభవ్. దీంతో రాజస్థాన్ 6 ఓవర్లలో 74 పరుగులు చేసింది. ఆ తర్వాత రాజస్థాన్ విజయాన్ని అడ్డుకోవడం చెన్నై బౌలర్లకు సాధ్యం కాలేదు.



విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com